# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 151, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం -13- ఆగష్టు - 2025


## తుర్కియేలో 6.1 తీవ్రతతో భూకంపం

తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో సాయంత్రం 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది.



ఇస్తాంబుల్: తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో సాయంత్రం 6.1 తీవ్రతతో మిగతా 2లో

## మరో మార్గం లేదు

ఇజ్రాయెల్ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడం తప్పితే మరో మార్గం లేదని ఆ దేశ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు.



ఇజ్రాయెల్ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడం తప్పితే మరో మార్గం లేదని ఆ దేశ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు.హమాస్‌ను అంతం చేసే మిగతా 2లో

## ఐదుగురు అల్ జజీరా జర్నలిస్టులు మృతి.. ఒకరు ఉగ్రవాది?

ఇజ్రాయెల్ గాజాపై నిరంతర దాడులు కొనసాగిస్తోంది.

తాజాగా గాజా నగరంలోని అల్-షిఫా ఆసుపత్రి సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఐదుగురు అల్ జజీరా జర్నలిస్టులు మృతిచెందారు.




గాజా: ఇజ్రాయెల్ గాజాపై నిరంతర దాడులు కొనసాగిస్తోంది. తాజాగా గాజా నగరంలోని అల్-షిఫా ఆసుపత్రి సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మిగతా 2లో

## మహిళలకు 'ఉచిత బస్సు'.. వైకాపా ఓర్చుకోలేకపోతోంది



- గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు
- అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంటే వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు
- మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

అమరావతి: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని ఏపీ

## సిగ్గు చేటు జగన్

దాడులు, దౌర్జన్యాలు, వినాశనాలు, అవినీతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని హెూం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆరోపణలు చేశారు.
పులివెందులలో వైసీ పీకి ఓటమి భయం పట్టుకుందన్నారు.

జగన్ ఓడిపోగానే ఆరోజు ఈవీఎంల తప్పు అని చెప్పాడని గుర్తు చేశారు.
గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయనకు ఎలక్షన్ కమిషన్ ఏవిధంగా పని చేస్తుందనే విషయం సైతం క్లారిటీ లేదన్నారు.
పులివెందులలో ఏదో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.
గతంలో ఎన్నడూ లేని విధంగా కడప జిల్లాలో జడ్పీటీసీ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

విలువలు పాటించని జగన్ విలు వలు గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.
గతంలో పులివెందులలో ఎప్పుడు ఏకగ్రీవంగా జరిగేవి, ప్రశాంతంగా జరగకుండా గతంలో భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారని, ఈనాడు ప్రజాస్వామ్య బద్ధంగా ఉప ఎన్నికలు జరుగు తున్నా యని తెలిపారు.

తల్లి, చెల్లి ఆస్తుల కోసం కోర్టుకెక్కిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు.

పులివెందులలో ఓడిపోతామనే భయంతో నిందలు వేస్తున్నారన్నారు.

హెల్ప్ డెస్క్, ఓటర్లకి వెహికల్స్ ఉంచడం, పోలీస్ బందోబస్త నిర్వహించటం జరుగుతుందన్నారు.

పులివెందుల ఎలక్షన్‌లో అవినాశ్‌రెడ్డి, జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

### దాడులు దౌర్జన్యాలే.. వైసీపీ డీఎన్ఏ
### వారికి ఓటమి భయం పట్టుకుంది
### ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు
### వాతావరణ శాఖ హెచ్చరికలపై హెూం మంత్రి అనిత సమీక్ష

పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచుకున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అండ్ కో ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



దాడులు, దౌర్జన్యాలు, వినాశనాలు, అవినీతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని హెూం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర

## ఏపీలో ఓట్ చోర్ క్యాంపెయిన్




- ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్‌ను ఆంధ్రప్రదేశ్ లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తామని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతెలిపారు
- ఓట్ల దొంగ మోడీతీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని ఆమె పేర్కొన్నారు.
- ECI స్వతంత్ర వ్యవస్థే అయితే, ప్రజాస్వామ్యం జుజ కి ముఖ్యం అనుకుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఓటరు స్లిప్‌లు ఇవ్వకపోతే బెదిరిస్తున్నారు

### పజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు

పులివెందుల, ఒంటిమిట్ల జడ్పీటీసీ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం దిగజారిపోయి ప్రవర్తిస్తోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు.

ఒటర్ల ఇంటికి వెళుతన్న టీడీపీ నేతలు ఓటరు స్లిప్‌లు తీసుకుంటున్నారని, ఓటర్లు ఇవ్వకపోతే వారిని బెదిరిస్తున్నారంటూ మండిపడ్డారు.



విజయవాడ: పులివెందుల, ఒంటిమిట్ల జడ్పీటీసీ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం మిగతా 2లో

### 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి..
## లోక్‌సభలో కొత్త బిల్లు పాస్



ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభలో రెండు కీలక ఆర్థిక బిల్లులు పాస్
మూజువాణి ఓటుతో ఆదాయపు పన్ను బిల్లు, పన్నుల చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం
ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టం
ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణను వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన

ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో

## త్వరలో జిల్లాల పేర్లు మార్పు

### ప్రజల నుండి వినతులకు ఆహ్వానం

ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది.

ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది.

ఈనెల 13వ తేదీన జీవోఎం భేటి కానుంది.



అమరావతి: ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన జీవోఎం భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన మిగతా 2లో

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వమైనా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో ప్రవేశపెట్టాలి




- కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
- ఉప్పల్‌లో 'భారతీయ జనౌషధ పరియోజన' పథకం ద్వారా ఉప్పల్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో లోర్వెన్ ఫార్మా అండ్ సర్జికల్స్ సంస్థ ఏర్పాటు చేసిన తెలంగాణ మార్కెటింగ్ కమ్ డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. మిగతా 2లో

### ఆరు గ్యారంటీల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి
## నష్టం చేసింది

ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా?"
కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.
ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.
ఆరు గ్యారంటీల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసిందని ఎద్దేవా చేశారు.
'రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి.
రూ.2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్లో చూపారు.
కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆరోపణలు చేశారు.
ఓ ప్రకటన విడుదల చేశారు మాజీ మంత్రి కేటీఆర్.

### కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వం అసమర్థత బయటపడింది
### అప్పుల్లో తెలంగాణ.. లోటు బడ్జెట్‌తో ఆందోళన



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని కేటీఆర్ ఆరోపించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవటంతో పాటు అప్పులు భారీగా పెరిగాయని ఆక్షేపించారు.

ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా అప్పులతో ఏం చేస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈమేరకు మిగతా 2లో

### వర్షం తగ్గిన వెంటనే
## బయటకు రావొద్దు




- వర్షాల నేపథ్యంలో భాగ్యనగర ప్రజలు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించుకుంటే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
- నగరంలో ఆకస్మికంగా భారీ వర్షాలు పడుతున్నాయని, వర్షం తగ్గగానే అందరూ ఒకేసారి రోడ్ల మీదకు రావడంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోందని అన్నారు.

## తుర్కియేలో 6.1 తీవ్రతతో భూకంపం

భూకంపం సంభవించింది. దీనివల్ల 200 కి.మీ. దూరంలోని ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించింది.సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు కూలిపోయినట్లు స్థానిక మీడియా పేర్కొంది. శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందని అధికారులు తెలిపారు. భూకంపం ధాటికి 29 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ సిబ్బంది కృషి చేస్తున్నారు.

## మరో మార్గం లేదు

ప్రక్రియను పూర్తిచేయడమే తమ లక్ష్యమన్నారు. జెరూసలెంలో విదేశీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గాజాపై సైనిక చర్య ప్రణాళికను సమర్థించుకున్నారు. తదుపరి చర్యల కోసం చాలా తక్కువ సమయం ఉందన్నారు.గాజాను ఆక్రమించడం తమ లక్ష్యం కాదని, దానికి స్వేచ్ఛ కల్పించడమే తమ లక్ష్యమని నెతన్యాహు మరోసారి స్పష్టం చేశారు. తమ చర్యలను ఖండిస్తూ స్థానికంగా, ఇజ్రాయెల్ బయట జరుగుతున్నది తప్పుడు ప్రచారమేనని అభిప్రాయపడ్డారు. గాజాను సైనిక రహితంగా మార్చడం, అక్కడి భద్రతను ఇజ్రాయెల్ సైన్యం తమ నియంత్రణలోకి తీసుకోవడం వంటివి తమ ఉద్దేశమన్నారు.హమాస్ చర్యలే గాజా పౌరుల మరణాలు, నగరాల నాశనం, మానవతా సాయం అందకపోవడం వంటి సమస్యలకు కారణమని నెతన్యాహు మరోసారి ఆరోపించారు. ఇదిలాఉంటే, గాజా సిటీ స్వాధీనానికి ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ ఇటీవల ఆమోదం తెలపడంపై స్థానికంగా, అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సహా చాలా దేశాలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలోనే నెతన్యాహు స్పందిస్తూ.. మరో మార్గం లేదని చెప్పారు.

### ఐదుగురు అల్ జజీరా జర్నలిస్టులు మృతి.. ఒకరు ఉగ్రవాది?

ఐదుగురు అల్ జజీరా జర్నలిస్టులు మృతిచెందారు. మృతులలో అల్ జజీరా కరస్పాండెంట్లు అనాస్ అల్ షరీఫ్, మొహమ్మద్ క్రీఖే, కెమెరామెన్ ఇబ్రహీం జహెర్, మోమెన్ అలీవా, మొహమ్మద్ నౌఫాల్ ఉన్నారని సమాచారం.అల్ షిఫా ఆస్పత్రి ప్రధాన ద్వారం వెలుపల ప్రెస్ కోసం ఏర్పాటుచేసిన టెంట్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మొత్తం ఏడుగురు మరణించగా వారిలో ఐదుగురు జర్నలిస్టులు ఉన్నారు. దాడి జరిగిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో తాము ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు తెలపడంతో పాటు మృతులలోని ఒక రిపోర్టర్‌ను ఉగ్రవాదిగా పేర్కొంది. హమాస్‌లోని ఉగ్రవాద విభాగానికి హెడ్‌గా పనిచేశాడని తెలిపింది. జర్నలిస్టు అల్-షరీఫ్(28) తన మరణానికి ముందు.. గాజా నగరంలో ఇజ్రాయెల్ బాంబు దాడులను తీవ్రతరం చేసినట్లు 'ఎక్స్' పోస్టులో తెలియజేశాడు.గాజాలో 22 నెలలుగా జరుగుతున్న యుద్ధంలో జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని పలు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో దాదాపు 200 మంది మీడియా సిబ్బంది మరణించారని పలు మీడియా నివేదికలు చెబుతున్నాయి. కాగా గాజా నగరంలో జర్నలిస్టులను ఉంటున్న టెంట్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో అల్ జజీరా జర్నలిస్ట్ అనాస్ అల్ షరీఫ్ తన నలుగురు సహచరులతో పాటు మరణించారని ఖతార్‌కు చెందిన ప్రసార సంస్థ తెలిపింది.

## మహిళలకు 'ఉచిత బస్సు'.. వైకాపా ఓర్చుకోలేకపోతోంది

మండిపడ్డారు.అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంటే వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.''ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి. వాటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. దీని ద్వారా లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారు"అని మంత్రి మండిపల్లి తెలిపారు.

## ఏపీలో ఓట్ చోర్ క్యాంపెయిన్

ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్‌ను ఆంధ్రప్రదేశ్ లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తామని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతెలిపారు.ఓట్ల దొంగ మోడీతీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని ఆమె పేర్కొన్నారు. **ECI** స్వతంత్ర వ్యవస్థే అయితే, ప్రజాస్వామ్యం జుజ కి ముఖ్యం అనుకుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. "డిజిటల్ ఓటర్ జాబితా ఎందుకు ఇవ్వడం లేదు?... జుజుు ఆధారాలు ఎందుకు నాశనం చేశారు ?. నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారు అయింది?. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారు..?. బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్‌గా మారిందా?" అని రాహుల్ గాంధీ అడుగుతున్న పశ్నలకు జుజ× వెంటనే సమాధానం చెప్పాలని షర్మిల నిలదీశారు.దొంగ ఓట్ల చేరికతో వ్యవస్థ భ్రష్టుపట్టింది. దొడ్డిదారిలో బీజేపీ గెలుపు కోసం ఎన్నికల కమిషన్‌నే కలుషితం చేశారు. ప్రజాస్వామ్యానికి కాపు కాయాల్సిన . మోదీ కాపు కాస్తోంది. ఎన్నికల కమిషన్ తీరు చూస్తే మేడిపండు చందంగా ఉంది. స్వతంత్ర వ్యవస్థ కాస్త బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారింది. ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో జుజ కూడా భాగమైంది. ఇవ్వాళ దేశంలో ఎన్నికల కమిషన్ అంటే "ఎలక్షన్ చోర్ కమిషన్". మోదీ ఓట్ల దొంగ కాబట్టే ఈ మౌనం. రాహుల్ గాంధీ బయటపెట్టిన నిప్పు లాంటి నిజాలపై సమాధానం చెప్పే దమ్ములేక డిక్లరేషన్ అంటూ వెనకుండి నాటకాలు ఆడిస్తున్నారు." అని వైఎస్ షర్మిల మండిపడ్డారు

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వమైనా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో ప్రవేశపెట్టాలి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఉప్పల్‌లో 'భారతీయ జనౌషధ పరియోజన' పథకం ద్వారా ఉప్పల్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో లోర్వెన్ ఫార్మా అండ్ సర్జికల్స్ సంస్థ ఏర్పాటు చేసిన తెలంగాణ మార్కెటింగ్ కమ్ డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని జనౌషధ కేంద్రాలకు మెడికల్ డిపోగా ఉప్పల్‌లో ప్రధాన మంత్రి భారతీయ జనౌషధ పరియోజన తెలంగాణ మార్కెటింగ్ కమ్ డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్‌ను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.మోదీ ప్రభుత్వం 70సంవత్సరాలు నిండిన వృద్ధులకు.. ఆస్తితో, పెన్షన్‌తో సంబంధం లేకుండా రూ. ఐదు లక్షల వరకు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఏ నగరంలోనైనా కోరుకున్న హాస్పిటల్‌లో వైద్యం చేయించుకునే విధంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని కిషన్‌రెడ్డి చెప్పారు. మార్కెట్‌లో ఉన్న మెడిసిన్ ధరలతో పోల్చితే.. జనౌషధ కేంద్రాలలో 50 శాతం నుంచి 90 శాతం వరకు తక్కువ ధర ఉంటుందన్నారు.

## వర్షం తగ్గిన వెంటనే బయటకు రావొద్దు

హైదరాబాద్: వర్షాల నేపథ్యంలో భాగ్యనగర ప్రజలు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించుకుంటే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడారు.నగరంలో ఆకస్మికంగా భారీ వర్షాలు పడుతున్నాయని, వర్షం తగ్గగానే అందరూ ఒకేసారి రోడ్ల మీదకు రావడంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోందని అన్నారు.''వర్షం తగ్గాక అందరూ ఒకే సారి కాకుండా కొంత సమయం తీసుకొని రోడ్లమీదకు వస్తే మంచిది. వరద సమస్యను పరిష్కరించేందుకు అధికారులందరూ శాయశక్తులా కృషి చేస్తున్నారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉంది. ప్రజా సమస్యలపై గతంకంటే వేగంగా స్పందిస్తున్నాం. వరద నీరు భూమిలోకి ఇంకిపోయే చర్యలు కూడా ప్రజల నుంచి పెరగాలి. అపార్ట్‌మెంట్ వాసులు ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం"అని మంత్రి పొన్నం చెప్పారు.సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. పాపన్న రాజ్యాధికారాన్ని స్థాపించి చరిత్రలో నిలిచారంటే ఆనాటి సామాజిక వర్గాలను కలుపుకొనిపోయి నాయకత్వం వహించినందునే అని పేర్కొన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో సర్దార్ పాపన్న మహరాజ్ ధర్మ పాలన సంస్థ(ఎసపీడీపీవో), జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375వ జయంతి జాతీయ వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఈ ఒక్క సంవత్సరంలోనే 40 లక్షల ఈత మొక్కలు నాటిస్తున్నామని, పాపన్న గౌడ్ వారసులుగా గౌడ వృత్తిని రక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సిగ్గు చేటు జగన్

విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో వైసీ పీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. జగన్ ఓడిపోగానే ఆరోజు ఈవీఎంల తప్పు అని చెప్పాడని గుర్తు చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయనకు ఎలక్షన్ కమిషన్ ఏవిధంగా పని చేస్తుందనే విషయం సైతం క్లారిటీ లేదన్నారు. పులివెందులలో ఏదో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కడప జిల్లాలో జడ్పీటీసీ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. విలువలు పాటించని జగన్ విలు వలు గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పులివెందులలో ఎప్పుడు ఏకగ్రీవంగా జరిగేవి, ప్రశాంతంగా జరగకుండా గతంలో భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారని, ఈనాడు ప్రజాస్వామ్య బద్ధంగా ఉప ఎన్నికలు జరుగు తున్నా యని తెలిపారు. తల్లి, చెల్లి ఆస్తుల కోసం కోర్టుకెక్కిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. పులివెందులలో ఓడిపోతామనే భయంతో నిందలు వేస్తున్నారన్నారు. హెల్ప్ డెస్క్, ఓటర్లకి వెహికల్స్ ఉంచడం, పోలీస్ బందోబస్త్ నిర్వహించటం జరుగుతుందన్నారు.పులివెందుల ఎలక్షన్‌లో అవినాశ్‌రెడ్డి, జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పచ్చ కామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తున్న మాదిరి జగన్‌కి అలాగే కనిపిస్తాయని అన్నారు. ఒక్క పులివెందులలోనే 11నామినేషన్లు వచ్చాయని తెలిపారు. ఎక్కడ అవకతవకలు జరగకుండా ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఉప ఎన్నికలు సజావుగా జరుగుతాయని తెలిపారు. దొంగ ఓట్ల ను తెచ్చేది, ఓటర్లును బయపెట్టేది, రీసైక్లింగ్ కు పాల్పడేది వైసీపీ.. అని అన్నారు. ఎక్క డా ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండటానికి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారమే పోలీసులు పోలింగ్ బూత్‌లను మారుస్తున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎన్నిక ల సమయంలో 10వ తరగతి విద్యార్థులతో ఓట్లు వేయించిన ఘన త గత ప్రభుత్వానిదేనన్నారు. రాఖీ పండగ రోజు వైసీపీ అధినేతకు కనీసం ఒక్క చెల్లి సైతం రాఖీ కట్టలేదు ఎందుకని పేర్కొన్నారు. సీఎంగా పనిచేసిన జగన్ కు , ఎంపీగా పని చేసిన అవినాశ్ కు ఎన్నికల సంఘం విధులు తెలియదా అని ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో నామినేషన్లను సైతం వేయకుండా అడ్డుకుని చించి వేసిన చరిత్ర వారిదన్నారు. తమ ప్రభుత్వం లో పులివెందులలో తొలిసారి 11 నామినేషన్లు పడ్డాయంటే కూటమి ప్రభుత్వం ఎంత పార దర్శకంగా ఉందో అర్థం అవుతుందని తెలిపారు. పులివెందులలో వైసీపీ ఓడి పోతుంది కాబట్టి అంత హడావుడి చేస్తోందన్నారు.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హోం మంత్రి అనిత జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి కోరారు.జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ జగన్ ఇలాకా పులివెందులలోని ప్రజలు తొలిసారిగా ప్రజాస్వామ్యం రుచి చూస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతిలో మంత్రి వంగలపూడి అనిత విలేకర్లతో మాట్లాడతూ.. పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచుకున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అండ్ కో ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో ఓటమి భయం పట్టుకున్నందుకే వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.వైఎస్ జగన్‌కు విలువలంటే తెలియదని.. అలాంటి ఆయన విలువల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నిక జరుగుతుండటం చూసి ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారన్నారు. బలవంతపు ఏకగ్రీవాలు చేసుకునే స్థాయి నుంచి 11 మంది అభ్యర్థులు స్థానిక జెడ్పీటీసీ ఎన్నిక బరిలో ఉండటం ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు.పోలింగ్ బూత్ మార్చే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగిన ప్రక్రియపై వైసీపీ నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధికి, ఎన్నికల సంఘం అధికారాలపై ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్‌కు కనీస అవగాహన లేక పోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. నెలలో 20 రోజులు బెంగుళూరులో ఉంటూ గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లను కలిసేందుకు వచ్చే జగన్‌కు వాస్తవ పరిస్థితులు ఏం తెలుసు? అని ఆమె ప్రశ్నించారుజగన్ హయాంలో జరిగినట్లు ఎక్కడైనా నామినేషన్లు ఎవరైనా లాక్కున్నారా?.. తిరుపతి ఉప ఎన్నికలో దొంగ ఓట్లు చేర్చినట్లు పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికలో ఎక్కడైనా చేర్చారా? అంటూ మంత్రి వంగలపూడి అనిత వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి ఆస్తి పంచకుండా కోర్టులో కేసు వేసిన వాడిని ఎలా నమ్మాలనే ఆలోచనలో పులివెందుల ప్రజలు ఉన్నారంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె చరకలంటించారు.పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లోని ప్రజలు.. ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు వేసేందుకు భద్రతా చర్యలు చేపట్టామని వివరించారు. అయితే మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరపున వైఎస్ సునీతకు కావాల్సిన సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఆమె తండ్రిని కిరాతకంగా సొంత మనుషులే చంపారన్న వైఎస్ సునీత బాధను అంతా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## ఆరు గ్యారంటీల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసింది

ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.రాష్ట్ర ఆదాయం తగ్గడం.. ప్రమాద ఘంటికలను మోగిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోందని విమర్శించారు. ఆరు గ్యారంటీల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసిందని ఎద్దేవా చేశారు.''రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ.2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ.10,583 కోట్ల రెవెన్యూ లోటు వచ్చింది. మూడు నెలల్లోనే రూ.20,266 కోట్లు అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆరోపణలు చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కాని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించిందని విమర్శించారు. కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడిందని ఎద్దేవా చేశారు. ఓ ప్రకటన విడుదల చేశారు మాజీ మంత్రి కేటీఆర్.ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుడా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా అప్పులతో ఏం చేస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.

అప్పుల్లో తెలంగాణ.. లోటు బడ్జెట్‌తో ఆందోళన

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని కేటీఆర్ ఆరోపించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవటంతో పాటు అప్పులు భారీగా పెరిగాయని ఆక్షేపించారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ, ఇప్పుడు రూ.10,583 కోట్ల రెవెన్యూ లోటును ఎదుర్కోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.

నిధులు ఎటు పోతున్నాయి?

అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి ప్రతీ రోజూ అప్పు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం ఈ సంవత్సరంలో ఇప్పటికే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. వార్షిక లక్ష్యంలో ఇది 37.5 శాతమని ఆక్షేపించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో-పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ఈ ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి అవినీతి గనిగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఉద్యోగ నియామకాలతో పాటు అన్నింట్లో కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ అంచనా వ్యయాలను రాత్రికి రాత్రే అమాంతం పెంచారని దుయ్యబట్టారు. సింగరేణిని కాపాడాలన్న ఉద్దేశంతో కేసీఆర్.. సంస్థలో రాజకీయ అవినీతిని అంతం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రాజకీయ అవినీతి పెరిగిందని దుయ్యబట్టారు.కార్మికులకు భరోసా ఇవ్వడానికి త్వరలో సింగరేణి యాత్ర చేపడతామని ప్రకటించారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థ అయిన సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ సంఘం కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అనంతరం కవిత విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత సింగరేణిని కాపాడుకోవాలన్న కృతనిశ్చయంతో కేసీఆర్ ఎంతో కృషి చేశారని, ఇప్పుడు దాదాపు 40 వేల మంది ఉద్యోగులతో సింగరేణి కలకళలాడుతోందని అన్నారు.

# ఓటరు స్లిప్‌లు ఇవ్వకపోతే బెదిరిస్తున్నారు

దిగజారిపోయి ప్రవర్తిస్తోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. ఒటర్ల ఇంటికి వెళుతన్న టీడీపీ నేతలు ఓటరు స్లిప్‌లు తీసుకుంటున్నారని, ఓటర్లు ఇవ్వకపోతే వారిని బెదిరిస్తు న్నారంటూ మండిపడ్డారు. ఆగస్టు 11వ తేదీ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు పేర్నినాని, లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్, వెల్లంపల్లి, జోగి రమేష్, మల్లాది విష్ణు, కల్పలతారెడ్డి, హఫీజ్ ఖాన్‌లు కలిశారు. దీనిలో భాగంగా టీడీపీ ప్రలోభాలపై ఎన్నికల కమిషన్‌కు వినతిపత్రం అందజేశార. అనంతరం పేర్ని నాని మాట్లాడుతూ.. ' పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం దిగజారిపోయి వ్యవహరిస్తోంది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. కొత్తపల్లి, నల్లపరెడ్డిపల్లె,ఎర్రిపల్లి, నల్లగొండువారిపల్లిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులు తీసుకుంటున్నారు. ఓటుకి పది వేలు రూపాయలు ఆశచూపిస్తున్నారు. ఓటరు స్లిప్పులు ఇవ్వకపోతే బెదిరిస్తున్నారు. గన్ మెన్ ఉన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌కే రక్షణ లేదు. అవినాష్ రెడ్డితో పాటు 150 మంది పై కేసులు పెట్టారు. దాడులు చేస్తాం...కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. పోలీసులు...షాడో పార్టీలున్నా కళ్లకు గంతలు కట్టుకుని తిరుగుతున్నారు. రికార్డుల ప్రకారమే పోలీసులున్నారు.. కానీ ఎవరినీ పట్టుకోరు. చంద్రబాబు 10 వేలు ఇచ్చి పంపిస్తే అందులో టిడిపి వాళ్లు 5 వేలు నొక్కేస్తున్నారు. రేపు ఉదయం లోపు మళ్లీ ఓటరు స్లిప్పులు పంచాలి. కాల్ సెంటర్ పెట్టాలి...స్లిప్పులు ఇవ్వమని బెదిరించినా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కమిషన్ రేపు ఒక్కరోజైనా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి' అని పేర్కొన్నారు.మన సాంకేతికత దాగి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో సరికొత్త భారత్‌ను ప్రపంచం మొదటిసారి చూసిందన్నారు. రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. నవ భారతానికి చిహ్నంగా బెంగళూరు ఎదుగుతోందన్నారు.''ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం తొలిసారి సరికొత్త భారత్‌ను చూసింది. మన బలగాలు పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. కొన్ని గంటల్లోనే ఆ దేశాన్ని మోకరిల్లేలా చేశాయి. ఈ విజయానికి మన టెక్నాలజీ, రక్షణా రంగంలో 'మేక్ ఇన్ ఇండియా' శక్తి దోహదపడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. 2014కు ముందు కేవలం ఐదు నగరాలకే పరిమితమైన మెట్రో సేవలు.. నేడు 24 నగరాలకు విస్తరించాయన్నారు.బెంగళూరు మెట్రో కోసం కేంద్రం కంటే రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కువ ఖర్చు చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. ''ఒప్పందం ప్రకారం మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం, రాష్ట్రం సమానంగా నిధులు సమకూర్చాల్సి ఉంది. అయినప్పటికీ.. రాష్ట్రం ఎక్కువ ఖర్చు చేస్తోంది" అని తెలిపారు. అభివృద్ధి విషయంలో మహారాష్ట్ర, గుజరాత్‌ల మాదిరే కర్ణాటకకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.బెంగళూరు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అంతకుముందు బెంగళూరు-బెళగావి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచే వర్చువల్‌గా అమృత్‌సర్-కాత్రా, నాగ్‌పూర్-పుణె వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జెండా ఊపారు.

## త్వరలో జిల్లాల పేర్లు మార్పు

కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది.గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు.జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు మరో ఆరుగురి మంత్రుల బృందంతో జీవోఎం కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కమిటీ ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు.ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు జీవోఎం కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు.అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి.. లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సోమవారం సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు-2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు-2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి.సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు "ఓట్ల దొంగతనం ఆపండి", "ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

60 ఏళ్ల చట్టం స్థానంలో కొత్త బిల్లు

కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు. ఈ బిల్లు ద్వారా పన్నుల భాషను సరళతరం చేయడం, మినహాయింపులపై స్పష్టత ఇవ్వడం, గృహ రుణంపై వడ్డీ, ప్రామాణిక తగ్గింపులు వంటి విషయాల్లో ఉన్న సందిగ్ధతలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.దీంతో పాటు ఆమోదం పొందిన పన్నుల చట్టాల (సవరణ) బిల్లు ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) చందాదారులకు కూడా న్యూ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) తరహాలోనే పన్ను మినహాయింపులు వర్తింపజేయనున్నారు. అలాగే, భారత్‌లో పెట్టుబడులు పెట్టే సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ప్రత్యక్ష పన్నుల నుంచి ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను సోదాల కేసుల్లో బ్లాక్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను కూడా ఈ బిల్లు ద్వారా క్రమబద్ధీకరించారు.బిల్లుల ఆమోదం అనంతరం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు, యువతలో అధికమవుతున్న మొబైల్ ఫోన్ల వాడకం, ఇంటర్నెట్‌లో అశ్లీల సమాచారం వంటి అంశాలపై చర్చల అనంతరం రాజ్యసభ కూడా వాయిదా పడింది.తెలంగాణకు నష్టం వాటిల్లుతుందని, కాబట్టి ఆ ప్రాజెక్టును అడ్డుకొని తీరుతామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం కూడా ఏపీ ప్రభుత్వం నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో బనకచర్ల ప్రాజెక్టు అనుమతులు నిలిచిపోయాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడు గ్రామ సమీపంలోని వైరా నదిపై రూ.630 కోట్లతో నిర్మించనున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీ పోరిక బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి నిన్న భట్టి శంకుస్థాపన చేశారు.

## స్వతంత్ర సమరయోధులు మరియు జాతీయ నాయకులు విగ్రహాలను ఆవిష్కరించిన....

### చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సీతానగరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వతంత్ర సమరయోధులు మరియు జాతీయ నాయకుల విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై విగ్రహ ఆవిష్కరణ చేసిన శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ శాసన సభ్యులు రోషన్ కుమార్ మాట్లాడుతూవిద్యార్థులందరు క్రమశిక్షణ, సమయపాలన,విధేయత కలిగి ఉండాలని, స్వాతంత్ర సమరయోధులను మరియు జాతీయ నాయకులను స్ఫూర్తి గా తీసుకోవాలని, తల్లీ తండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల విద్యాశాఖధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబంపై కుల అహంకార వేధింపులు - మాల మహాసేన ఆగ్రహం



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గం, లింగపాలెం మండలం ములుగులంపాడు గ్రామ సర్పంచ్ రాజేష్ తన కుల అహంకారంతో ఒక దళిత కుటుంబాన్ని అనేక రకాలుగా వేధిస్తున్నారని మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలుగా రవికుమార్ తీవ్రంగా విమర్శించారు.గత 15 ఏళ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న సరిపల్లి పెద్దిరాజు కుటుంబాన్ని అంతమొందించేందుకు సర్పంచ్ పన్నాగాలు పన్నుతున్నాడని ఆరోపించారు. తన భార్యపై లేనిపోని నిందలు వేయడం, గ్రామ పెద్దలను తన ఇంటికి పిలిపించి తనకు అనుకూలంగా వార్తలు రాయమని ఒత్తిడి చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు.రోజులు మారాయి, బానిసత్వం పోయింది.ఎప్పటికీ మేము మీ కింద బానిసల్లా బతకాలన్న రోజులు పోయాయి. ప్రశ్నించే వారిని అణచివేయడం మీ అవినీతి బయటపడిందనే భయమే అని రవికుమార్ అన్నారు.ఎస్సీ/ఎస్టీ కేసు డిమాండ్దళిత కుటుంబంపై ఇలాంటి వేధింపులు కొనసాగిస్తే సర్పంచ్‌పై ఎస్సీ/ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కుల అహంకార ధోరణి మానుకుని సమాజంలో అందరూ సమానమే అనే భావంతో ప్రవర్తించాలని హెచ్చరించారు. “లేకపోతే దళిత వర్గాలు మౌనంగా ఊరుకోవు ఖబర్దార్” అని స్పష్టం చేశారు.

## బద్వేల్ నియోజకవర్గం కడపలోనే ప్రకటించాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతు రెడ్డి నాగార్జున రెడ్డి..



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్):బద్వేల్ నియోజకవర్గం రాజంపేట అన్నమయ్య జిల్లాగా ప్రకటించేదానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజించినప్పుడు 13 జిల్లాలుగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడం జరిగింది ఆ తర్వాత గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఒక పార్లమెంటు నియోజకవర్గం ఒక జిల్లాగా ప్రకటిస్తూ అదనంగా గిరిజన ప్రాంతాలను కలుపుతూ ఒక జిల్లాను ప్రకటిస్తూ మొత్తం 26 జిల్లాలుగా ప్రకటించడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు 32 జిల్లాలుగా అదనంగా ఆరు జిల్లాలను ప్రకటించడం జరుగుచున్నది అందులోను బద్వేల్ నియోజకవర్గం రాజంపేట అన్నమయ్య జిల్లా లో కలిసే విధంగా. రాజంపేట. రాయచోటి. రైల్వే కోడూర్. బద్వేల్ నాలుగు నియోజకవర్గాలను కలుపుతూ రాజంపేట అన్నమయ్య జిల్లాగా ప్రకటించడం చాలా బాధాకరం ఎందుకంటే గతంలో ఆర్డిఓ ఆఫీస్ రాజంపేటలో ఉన్నప్పుడు అదే విధంగా కోర్టు రాజంపేటలో ఉన్నప్పుడు బద్వేల్ నియోజకవర్గానికి చెందిన కలసపాడు కాసినాయన బి కోడూరు పోరుమామిళ్ల మండల ప్రజలకు చాలా ఇబ్బంది గా ఉండేది .పోరుమామిళ్ల నుండి బద్వేల్ వరకు ఒక బస్సు బద్వేల్ నుండి బాకరాపేట వరకు ఒక బస్సు భాకరాపేట నుండి రాజంపేటకు ఒక బస్సు మారి రావాల్సి ఉన్నది దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఇటు ప్రకాశం జిల్లా అటు నెల్లూరు జిల్లా ఆనుకుని కలసపాడు కాశి నాయన పోరుమామిళ్ల మండలాలు ఉన్నాయి కడప నుండి బార్డర్ వరకు 95 కిలోమీటర్లు మాత్రమే ఉన్నది కావున ఇది ఎంత మాత్రమూ ప్రజలకు అందుబాటులో ఉండదు కావున టిడిపి నాయకులు రితీష్ రెడ్డి. విజయమ్మ గారు. సిపిఐ సిపిఎం బిజెపి జనసేన వైసిపి అన్ని పార్టీలు కలిసి పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా సమైక్యంగా అందరం పోరాటం చేసి మన బద్వేల్ నియోజకవర్గం కడప జిల్లా లోనే ఉండే విధంగా అందరం పోరాటం చేయాలని ఇది భవిష్యత్ తరాల వారి కూడా మంచిదని కావున అందరం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని కావున అందరం కలిసికట్టుగా పోరాటం చేద్దామని నాగార్జున రెడ్డి అన్నారు..

## ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం..



బద్వేల్ నియోజకవర్గం ప్రతినిధి రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మంగారిమఠంప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవం నిర్వహిస్తామని పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు, మంగ్లవారం ప్రకాశం జిల్లా కనిగిరి వాస్తవ్యులు బ్రహ్మయ్య వారి ధర్మపత్ని కవిత రథోత్సవంనకు ఉభయ దాతలైన రథోత్సవాన్ని నిర్వహించారు.శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆదేశాలు మేరకు అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తున్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ప్రసాద్ ,మిథున్, సిబ్బంది చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

## బోగోలులో “జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం”



(శుభోదయం న్యూస్), బిట్రగుంట: బోగోలు మండలంలోని అన్నిప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలు, జూనియర్ కళాశాలలోమంగళవారం “నేషనల్ డి వార్మింగ్ డే” సందర్భంగాపిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీచేయడంజరిగింది. కార్యక్రమంలోభాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులపాఠశాలలో నిర్వహిస్తున్న నులిపురుగులనివారణ మాత్రలపంపిణీని రాష్ట్రపరిశీలకుడుడాక్టర్ రామమోహన్ తనిఖీచేశాడు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలంలో 7215 మందిపిల్లలకు నులిపురుగులనివారణమాత్రలు పంపిణీచేయవలసిఉండగా, మొదటిరోజు7063మందికి పంపిణీచేయడంజరిగిందని, అందుబాటులోలేనిపిల్లలకు ఈనెల20న నిర్వహించే”మాపప్ డే” నాడుపంపిణీ చేయడంజరుగుతుందన్నారు. పై కార్యక్రమంలోవైద్యాధికారులు డాక్టర్ రామకృష్ణ, జహారిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఎంపీహెచ్ఇఓలు, సూపర్వైజర్లు ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు, ఎం.ఎల్.పి.హెచ్ యస్,ఏఎన్ఎమ్ లు, అంగన్వాడి, ఆశాకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ నాయకుడు దొడ్ల జోగేశ్వరరావు భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన....

### గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు

### ఎలిజబెత్ రాణి, సాతులూరి శివ నాగ రాజా కుమారి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం మండలం అజ్జంపూడి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు దొడ్ల జోగేశ్వరరావు అనారోగ్యంతో నిన్నా మరణించారు.ఈ రోజు అజంపూడి గ్రామంలో ఆయన భౌతిక దేహానికి గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గన్నవరం మండలం వైస్ యం పి పి సాతులూరి శివ నాగ రాజ కుమారిలు పూలమాల మరియు వైస్సార్సీపీ జెండాను వేసి నివాళి అర్పించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ జోగేశ్వరరావు మృతి ఈ గ్రామంతో పాటు మండల పార్టీకి తీవ్ర లోటు జరిగిందని ప్రస్తుతం పార్టీ నిర్బంధకాలంలో కూడా తనని ఏ టైంలో పిలిస్తే ఆ టైంలోకూడా ఎవరికి భయ పడకుండా పాల్గొన్నారు అని అన్నారు. ఆ గ్రామంలోని ప్రతి సమస్య నా దృష్టికి కూడా తీసుకు వచ్చేవారు అని అన్నారు జగన్ వంశీ అంటే చాలా అభిమానంగా ఉండేవారు అన్నారు ఎంపిటిసి దొడ్ల స్వర్ణ కుమారి.మాలమహానాడు రాష్ట్ర నాయకుడు మెండెం రాంబాబు, వైస్సార్సీపీ జిల్లా నాయకుడు నిడమర్తి రామారావు వైస్సార్సీపీ జిల్లా నాయకుడు సాతులురీ మ్యారీ గ్రామ సర్పంచ్ కంచర్ల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అవుటపల్లి సిడ్నీ స్కూల్ నందు ఘనంగా క్యాబినెట్ ప్రోగ్రామ్




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామంలోని, సిగ్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మంగళవారం ఉదయం క్యాబినెట్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు మండలం ఎంఈఓ సాంబశివరావు హాజరయ్యారు. ఎంఈఓ ఆధ్వర్యంలో టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో క్లాస్ లీడర్స్, క్లాస్ సెక్రటరీలకు బ్యాడ్జీలు పెట్టి వారిని అభినందించారు. తదనంతరం ఎంఈఓ సాంబశివరావు మాట్లాడుతూ స్కూల్ వాతావరణం చాలా బాగుందని, క్లాసులు కూడా అందంగాను క్రియేటివ్ గా అలంకరించారని టీచర్స్ ను స్కూల్ సిబ్బందిని అభినందించారు. స్కూల్స్ నందు జరగవలసిన కార్యక్రమాలలో సిడ్నీ స్కూల్ ఎప్పుడు ముందుగానే అన్ని సక్రమంగా వీరు నిర్వర్తిస్తారని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ అయిన మార్గ రెట్ ఆధ్వర్యంలో అకాడమిక్ అన్ని ఆక్టివిటీస్ క్రమశిక్షణతోను నిబద్ధతతోను జరిపిస్తారని, ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ప్రతి క్లాస్ నుండి పిల్లలు వచ్చి వారి పాఠశాల గురించి పరిశుభ్రత గురించి విద్య దాని ప్రాముఖ్యత, నాయకత్వం గురించి ఎంతో చక్కగా వివరించారు. తదుసరి క్లాస్ లీడర్స్ అందరూ బ్యాడ్జీలు స్వీకరించారు. ప్రత్యేకంగా కార్యక్రమం లో పాల్గొన్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు స్కూల్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ కు అభినందనలు తెలియజేసారు.

## బీజేపీ నాయకులు రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ అద్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ పిలుపు మేరకు గన్నవరం బీజేపీ సీనియర్ నాయకులు రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ అద్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం ఉదయం 8 గంటలకు నిడమానూరు రైల్వే స్టేషన్ నుండి విజయవాడ విశాఖపట్నం జాతీయ రహదారి వరకు తిరంగా యాత్ర జరిగింది . ఈ కార్యక్రమం లో సుగుణ ,సురేష్ ,దుర్గాప్రసాద్ , వేణు ,బీజేపీ కార్యకర్తలు ,పాల్గొన్నారు కాళింగి శివ బీజేపీ మచిలీపట్టణం.

## చేతి వృత్తులకు చంద్రబాబు చేయూత

### కోట చంద్రశేఖర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) గత వైసిపి ప్రభుత్వ నిర్వాకం కారణంగా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురై,సాంప్రదాయికంగా మరియు వంశ పారంపర్యంగా వస్తున్న కొన్ని కులవృత్తుల వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు చేతి వృత్తుల వారికి చేయూత అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.చేతి వృత్తుల పై ఆధారపడి జీవించే వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఎన్డీయే కూటమి పెద్దలు నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు మరియు సుధీర్ రెడ్డి చిత్రపటాలకు మంగళవారం స్థానిక పూసల వీధి కూడలిలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పాలాభిషేకం చేశారు.‘ఆదరణ’ పథకం ద్వారా బీసీ సామాజికవర్గాల్లోని చేతివృత్తుల వారి ఆర్థికాభివృద్ధి కోసం యంత్రాలు,పరికరాలు ఇచ్చి గతంలో టిడిపి ప్రభుత్వం అండగా నిలిచింది అని, కానీ జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని దుర్మార్గంగా రద్దు చేసి బిసి లకు తీరని నష్టం కలిగించింది అని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల ప్రచార సమయంలో బీసీ లకు ఇచ్చిన హామీ లను అమలు చేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం, నేడు నాయీ బ్రాహ్మణులు నిర్వహించే సెలూన్ లకు ఉచిత విద్యుత్ ను 150 నుండి 200 యూనిట్లు అందిస్తున్నది, అలాగే ఆదరణ పథకం ద్వారా 90% సబ్సిడీతో పనిముట్లు పంపిణీ మరియు దేవాలయాలలో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు 25,000 వేలకు వేతనాలు పెంపు వంటి నిర్ణయాలు నాయీ బ్రాహ్మణులకు జీవితాలకు భరోసా కల్పిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.చేతి మగ్గాలకు 200, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం, 5 కోట్ల రూపాయలతో థ్రిఫ్ట్ నిధి ఏర్పాటు, 50 సంవత్సరాలు దాటిన నేత కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ వంటి నిర్ణయాలు తీసుకున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చేనేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.గీత కార్మికులకు ఆర్థిక భరోసా ఇవ్వటానికి గాను మద్యం దుకాణాలలో మరియు బార్ లలో పది శాతం కేటాయింపు చేయడం పట్ల గీత కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, రాఘవులు యాదవ్, సులేమాన్, బిసి విభాగం నాయకులు మణి, సంజాకుల మురళీకృష్ణ, బీమాల చంద్రబాబు వెంకటరమణ, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, అన్నవరపు గోపి, డి కృష్ణమూర్తి, ఆవులపాటి యుగంధర్, గంగలపూడి రమేష్, రఘు, సతీష్,శేఖర్,ముని వెంకయ్య, సుబ్రహ్మణ్యం, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి: మండల వ్యవసాయ అధికారి.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): చాపిరేవుల మరియు పాండురంగాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆగస్టు 12వ తేదీ మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ వరి ప్రధాన పంటలో ఎరువులను మోతాదుకు మించి వాడరాదని, ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్ లను ఇచ్చే ఎరువులను వేసుకోవాలని తెలిపారు. అలాగే నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలియజేసారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అలాగే పూత దశలో ఉన్న మొక్కజొన్న పంటలో ఎకరాకు 20 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులను వేసుకోవాలని, దీనివలన కంకిలో గింజలు బాగా కట్టడానికి ఉపయోగ పడుతుందని సూచించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించి పంటలు సాగు చేయాలని , దీని వలన నాణ్యమైన దిగుబడులు పొందటమే కాకుండా, అధిక మార్కెట్ ధర పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలలింగామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు: వ్యవసాయ అధికారులు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎరువులు పురుగు మందుల డీలర్లకు వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ శేఖర్, మండల వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యూరియా, ఇతర ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని, అనుమతులు లేని ఎరువులు పురుగుమందులు విక్రయించకూడదని, తీసుకున్న ప్రతి రైతుకు బిల్లు వేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం మినుము పైరుని సందర్శించి అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. పంట పొలాల్లో ఆగి ఉన్న నీరు కాలువల ద్వారా తీసేసి పంటను కాపాడుకోవాలని సూచించారు.

## ఎస్కేప్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు ఆగస్టు 14 (శుభోదయం న్యూస్): కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో ఈరోజు డా. ఎస్సార్ రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని కళాశాల గ్రంథాలయ ఇన్చార్జ్ ఎస్ జహారుల్లా అధ్యక్షతన మంగళవారంఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చరిత్ర అధ్యాపకులు డా. కే గోపి నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంథాలయానికి విచ్చేసి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తద్వారా విజ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమం లో పాల్గొన్న అధ్యాపకులు ఎం జాకీర్ హుస్సేన్, ఎన్ ఏ అల్తాఫ్ ప్రసంగిస్తూ రంగనాథన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా. సి బాలకృష్ణ, లైబ్రేరియన్ ఎం.మల్లేష్, రికార్డ్ అసిస్టెంట్ సి.నరసింహులు పాల్గొన్నారు.

## నేడు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వేలం పాట

వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఆగస్టు 12: తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని నాచారంగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు ఉదయం 11 గంటలకు ఆలయ ధర్మకర్తల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి వి. విజయ్ కుమార్ తెలిపారు. ఆలయంలో స్వామివారికి సంబంధించిన వస్త్రములను పోగు చేసుకొనుటకు, ఒడి బియ్యం పోగు చేసుకొనుటకు, టెంటు సామాను భక్తులకు కిరాయి ఇచ్చుటకు, ప్రసాదాల అమ్మకం మరియు తయారు చేసుకొనుటకు, శిథిలావస్థలో ఉన్న రూములను కూల్చివేయుటకు మరియు దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ లో షాప్ నెంబర్ 10 మరియు 11 వాటిపై వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు

## ముందస్తు అరెస్టులతో.. హిందువుల ఐక్యతను ఆపలేరు... పెద్దమ్మ గుడి ని పున.. నిర్మించాల్సిందే...



పాపన్నపేట, ఆగస్టు 12 (శుభోదయం న్యూస్): హిందువుల వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్క హైందవుడు తిప్పి కొట్టాలని జిల్లా బజరంగ్దళ్ విద్యార్థి ప్రముఖ బోల కృష్ణ, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు బద్దపురం సంగమేశ్వర్ అన్నారు . హైదరాబాదులోని పెద్దమ్మ గుడి కూల్చిన సందర్భంగా మంగళవారం నాడు హిందూ సంఘాల పిలుపుమేరకు పెద్దమ్మ గుడి వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వాణకు రాష్ట్ర శాఖ పిలుపునిచ్చింది.. కు0కుమార్చనకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై వదిలివేశారు.ఈ అరెస్టులతో హిందువుల ఐక్యతను. మనోభావాలను. దెబ్బతీయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు... రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెద్దమ్మ గుడిని పునర్నిర్మాణం చేపట్టి హిందువుల మనోభావాలను కాపాడాలన్నారు.. హిందువుల వ్యతిరేక చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా మానుకోవాలని వారు హెచ్చరించారు..

శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
WWW. SUBHODAYAMDAILY.COM
బుధవారం - 13- ఆగష్టు- 2025

# ఎస్ కే పి డిగ్రీ కళాశా లలో(అటానమస్), గుంతకల్లు నందు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు ఆగస్టు 14 (శుభోదయం న్యూస్) : ఎస్కెపి ప్రభుత్వం డిగ్రీ కళాశాల (అటానమస్), లో మంగళవారంజంతుశాస్త్ర విభాగం , రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో 'నేషనల్ డీ వార్మింగ్ డే' "నులి పురుగుల నిర్మూలన దినోత్సవం" జరుపుకోవడం జరిగింది .నేషనల్ హెల్త్ మిషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్స్( 400ఎంజి) పంపిణీ చేయడం జరిగింది.కళాశాల జంతు శాస్త్ర విభాగ అధిపతి బి. జమీల బీబి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్ యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలిక పాములు లేదా రౌండ్ వార్మ్స్ సంక్రమణకు దేశవ్యాప్తంగా అనేకమంది గురవుతుంటారని ,దీని నివారణకై ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. నులిపురుగుల గుడ్లతో కలుషితమైన ఆహారము, నీరు ద్వారా వాటి లార్వాలు మన జీర్ణ వ్యవస్థలోకి ప్రవేశించి అక్కడ నుండి అనేక అవయవాలలోకి చొచ్చుకొని పోయి శరీరంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తాయని, అలాగే ఈ లార్వాలు మెదడులోకి వెళ్తే చాలా ప్రమాదమని కోమాలోకి వెళ్లడం కూడా జరుగుతుందని కావున ఈ లార్వాలు నులిపురుగులు నాశనం చేసేటువంటి మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. అలాగే హానికర సూక్ష్మ క్రిములతో కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థులకు పోషకాహార లోపము, రక్తహీనత లాంటి సమస్యలతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని ,అందువల్ల చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డాక్టర్ రఘునందన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హానికర సూక్ష్మ క్రిముల రకాలు, వాటి సంక్రమణ పద్ధతులను విద్యార్థులకు తెలియజేసి పరిశుభ్రమైన ఈగలు వాలని ఆహారం ,శుభ్రమైన నీరు తీసుకోవాలని సూచించారు. అలాగే అంబేద్కర్ నగర్ హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత విద్యార్థులకు చేతులకు కడుక్కునేటువంటి పద్ధతులను వివరిస్తూ చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులతో రకరకాల పద్ధతుల్లో చేతులను శుభ్రపరచుకునేటువంటి విధానాలను ప్రాక్టీస్ చేయించారు. అనంతరం విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి.గంగాధర్ ,డాక్టర్ అరుణ , డాక్టర్ హరిత హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత ,హెల్త్ అసిస్టెంట్ కామాక్షి ఆశా వర్కర్స్, మహిళా కానిస్టేబుల్స్ సునీత , అలాగే కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నారాయణ ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు , అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై మహిళలకు అవగాహన కల్పించాలి, ఎస్ఐ క్రాంతి కుమార్



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): శక్తి యాప్ పై మహిళలకు అవగాహన కల్పించాలని మహిళా పోలీసులతో ఎస్.ఐ. క్రాంతి కుమార్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలకు నిత్యం అందుబాటులో ఉండే శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేయించాలని సూచించారు. గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి రక్షణ కల్పించాలని మహిళా పోలీసులకు ఆదేశించారు. గ్రామాల్లోని మహిళల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి స్పష్టమైన సూచనలు చేశారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి (జి ఎం ఎస్ కె) కు తెలియజేశారు.

# అక్రమ మద్యం విక్రఇస్తున్న మహిళ అరెస్ట్



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలం (పాలచర్ల) రాజవరం గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒక మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీను బాబు తెలిపారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు . ఈ దాడుల్లో ఎస్.ఐ. ఎస్.ఎన్.ఎస్. సుబ్రమణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో ఘనంగా తిరంగా ర్యాలీ




జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) :జీలుగుమిల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి స్థానిక జగదాంబ సెంటర్ వరకు తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దేశభక్తి గీతాలు పాడుతూ, జాతీయ జెండాలు చేత పట్టుకుని ప్రజలందరు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ ర్యాలీని ఏర్పాటు చేశారన్నారు. ఈ ర్యాలీ దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటిచెప్పే విధంగా జరిగిందని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి, చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు అధికారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి పైన జాతీయ జెండాఎగరవేసి ఒక పండుగలాగా జరుపుకోవాలని

## లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం నరసింహామూర్తి



లేపాక్షి మండలం, (శుభోదయం న్యూస్): భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు ప్రతి మండలం స్థాయిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి దేశ భక్తి చాటాలని ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేసి ఒక పండుగలాగా జరుపుకోవాలని సూచించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి ఆదేశాలతో లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం నరసింహామూర్తి ఆధ్వర్యంలో లేపాక్షి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ దేవేంద్ర విచ్చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని 600 అడుగుల పొడవైన జాతీయ జెండాతో ఓరియంటల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు గురుకుల స్కూల్ విద్యార్థులు మరియు లేపాక్షి సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర, వారి సిబ్బంది ఉపాధ్యాయులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ మండల అధ్యక్షులు ఎం నరసింహామూర్తి మాట్లాడుతూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు పిలుపుతో ప్రతి ఇంటిలోన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని సంకల్పంతో భారతదేశం అత్యున్నత స్థాయిలో నిలపాలని ఉద్దేశంతో ప్రతి నిమిషం మన ప్రధాని కృషి చేస్తున్నారు కావున మన వంతు మనమందరం ఈ మహోత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని స్వాతంత్ర సమర పోరాటంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని వారు త్యాగాలు వృధా కాకుండా ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలపడానికి



దేశంలో ఉన్న ప్రతి పౌరుడు దేశం పట్ల గౌరవంతో ఈ అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మండల కన్వీనర్ ఈ ఆదిమూర్తి . మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణ. మండల ఉపాధ్యక్షులు ఆనందప్ప. శేఖర్. యువ మోర్చా మండల అధ్యక్షులు బి రాజు. యువ నాయకులు అవినాష్ రెడ్డి సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి. నీరు గంటి అంజి. రవిశంకర్. నాగరాజు.. శ్రావణ్ కుమార్. అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఎక్సైజ్ సీఐ కి ఘన సన్మానం.



తనకల్లు ,మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్)తనకల్లు మండలంలో ఎక్సైజ్ సీఐ గా విధులు నిర్వహిస్తున్న మారుతి రావు రాయదుర్గం చెక్ పోస్ట్ కు బదిలీ అయిన సందర్భంగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా తనకల్లు మండలంలోని వైన్ షాప్ యజమానులు అందరూ ఎక్సైజ్ సీఐ మారుతీ రావు కి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్సైజ్ సీఐ మారుతి రావు తనకల్లు మండలంలో నిజాయితీగా తమ బాధ్యతలు నిర్వర్తించారని ఈయన తనకల్లు మండలంలోని కాకుండా తనకల్లుతో పాటు నల్లచెరువు, ఓడిసి, అమడుగూరు అయిన ఈ నాలుగు మండలాలకు కూడా సిఐగా ఎంతో నిజాయితీగా విధులు నిర్వహించారని ఆయన అందించిన సేవలకు గుర్తుగా ఈ సన్మానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనగా విధుల్లోకి వచ్చిన సీఐ రామ్ ప్రసాద్, ఎస్ఐ లు తిప్పేస్వామి జిలాన్ భాష, ఎక్సైజ్ సిబ్బంది, మండల తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ గాలివీటి రమణ నాయుడు, మండల తెలుగు యువత నాయకులు పులికంటి నరసింహులు, షేక్ మహబూబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన శ్రేణులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి - భైరవ ప్రసాద్



తనకల్లు, మండల్ రిపోర్టర్ రవీంద్ర, (శుభోదయం న్యూస్):మన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ మరియు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలను అనుసరిస్తూ ఈరోజు కదిరి భవనం నందు కదిరి పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి "కదిరి పట్టణంలో జనసేన పార్టీ కోసం , పార్టీ బలోపేతం కోసం కదిరి పట్టణము 36 వార్డులలో పార్టీ బలోపేతం కోసం శ్రమించే చురుకైన 5 లేదా 6 మంది కార్యకర్తల పేర్లు పార్టీ ఆఫీసుకు పంపుట కొరకు తర్వాత ప్రతి వార్డుకూ 20 మందితో కలిపి ఒక కమిటీ వేసి రాబోయే స్థానిక సంస్థల మరియు మునిసిపల్ ఎన్నికలకు సమాయత్తం అవ్వాలని మన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలకు అనుగుణంగా %చీణూ% కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజల్లోకి మరింత చేరువ చేస్తూ ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం అనే విధంగా గ్రామస్థాయిలో,పట్టణ స్థాయిలో జనసేన క్యాడర్ బలోపేతం కోసం కృషి చెయ్యాలని పార్టీ శ్రేణులకు జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ గారు దిశా నిర్దేశం చేశారు."ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కాయల చలపతి , ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల,ప్రధాన కార్యదర్శులు కిన్నెర మహేష్ ,అంజిబాబు, గుంతా ప్రతాప్,కార్యదర్శులు లోకేష్ ,ఇనోద్దీన్,రాజేంద్ర ప్రసాద్,హరీష్ వాల్మీకి,గంగరాజు,రాజా రామ్,,రాజా,చంద్రశేఖర్, ఐటి కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్,నాయకులు చిన్నప రెడ్డి,మనోహర్,కాకర్ల రామచంద్ర,తుమ్మల రవి,సోము,సాయిప్రియా, జయశ్రీ,,చక్రి,కిషోర్,పవన్, హరిబాబు,చంద్రశేఖర్,,సలీం, బాబ్జాన్,బాలు,శివ కుమార్,మహేష్,సుదర్శన్, నరసింహులు తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# తనకల్లులో ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం .




తనకల్లు ,మండల్ రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి మోడీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా తనకల్లు మండలం నందు తనకల్లు మండల అధ్యక్షుడు బాబు రెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. తనకల్లు మండల హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి తనకల్లు మండల ఇంచార్జి హసనాపురం చంటి , ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి కసెట్టి రామ్మోహన్ , ఎస్టి జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ నాయక్ , తనకల్లు మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి సురేంద్ర , భార్గవ్ , నేసే జానకి , సురేష్ గారు, నరేష్ గారు, శంకర్ రెడ్డి గారు, సోము గారు, లచ్చప్ప గారు, రాజన్న గారు, శ్రీనివాసులు నాయక్ గారు, రమేష్ నాయక్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ నందు విద్యార్థులు పాల్గొనుటకు పర్మిషన్ ఇచ్చినటువంటి తనకల్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అయినా ప్రభాకర్ , ఎన్ ఎస్ ఎస్ పి ఓ అయినా వెంకటరమణారెడ్డి సార్ గారికి బయ్యా రెడ్డి సార్ గారికి మౌలాలి సార్ గారి గాకి కృతజ్ఞతలు ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని నినాదా ధ్వనులతో విజయవంతం చేశారు.

# తనకల్లు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా యుగంధర్.



తనకల్లు ,మండల్ రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) తనకల్లు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా మండల కేంద్రానికి చెందిన జనసేన నాయకుడు యుగంధర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో జనసేన పార్టీ తరఫున మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా ఎంపిక చేసిన కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, మరియు సహకరించిన జనసేన పార్టీ నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు

# గిరిజన సంక్షేమ గురుకుల చెంచు బాలుర పాఠశాలలో డివార్మింగ్ డే నిర్వహించిన పెద్దిరాజు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): నులిపురుగులను నివారించే లక్ష్యంతో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు యర్రగొండపాలెం గిరిజన గురుకుల చెంచు బాలుర పాఠశాల ప్రిన్స్ పాల్ డా ,బి ,పెద్దిరాజు తెలిపారు. జాతీయ డీవార్మింగ్ డే సందర్భంగా మంగ్లవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల ఆరోగ్య పథకంలో భాగంగా ముఖ్యమంత్రి అదేశాను సారం డీ వార్మింగ్ డే నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో, 3 తరగతినుంచి 10 తరగతి చదువుతున్న 450 విద్యార్థులకు



డీవార్మింగ్ మాత్రలు నమిలి తినిపించనున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మదుసూదన రావు , ప్రభుత్వవైద్యులు చంద్రశేఖర్ పాల్గొన్నట్లు తెలిపారు , విధ్యార్దులతో పిన్నమ్మ దగ్గరుండి విధ్యార్దులతో మోతాదు ప్రకారం మాత్రలను నమిలి మింగించినట్లు తెలిపారు , పాఠశాలలో జరిగిన ఈ కార్యాక్రమంలో పాల్గొన్న వైద్యసిబ్బందికి డా ,బి ,పెద్దిరాజు కృతజ్ఞాతలను తెలిపారు. ఈ కార్యాక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ వెంకటరెడ్డి , అసిస్టెంట్ ప్రిన్స్ పాల్ శాంతిసాగర్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీగా కనుకుంట్ల లక్ష్మణ్



రామగుండం మండలం, రిపోర్టర్-(శుభోదయం న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గోదావరిఖని లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న కనుకుంట్ల లక్ష్మణ్ ను జిల్లా విద్యాధికారి మాధవి 2025 నుండి 2027 వరకు రెండు సంవత్సరాలకు గాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్( ఎస్ జి ఎఫ్ ) జిల్లా సెక్రెటరీగా నియమించారు. రాష్ట్ర క్రీడా షెడ్యూల్ ను అనుగుణంగా వివిధ క్రీడాంశాలలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించి జిల్లా నుండి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు జట్లను పంపడం, ఆర్గనైజింగ్ చేయడం జరుగుతుంది. పెద్దపల్లి జిల్లా క్రీడా షెడ్యూల్ ని త్వరలో ప్రకటించి ఈ నెల 31 వరకు మండల స్థాయి మరియు మండల జోన్ స్థాయి క్రీడలను మండల కార్యదర్శిలు పూర్తి చేస్తారని తెలిపారు.తన నియామకం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు జిల్లా యువజన క్రీడల అధికారి అక్కపాక సురేష్, పేటా సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేందర్ కార్యదర్శి దాసరి రమేష్ కు మాజీ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ కు రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపిక పట్ల పేటా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభారాణి మరియు వ్యాయామ ఉపాధ్యాయులందరూ అభినందనలు తెలియజేశారు.

# విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్



మెదక్ ఆగస్టు 12 (శుభోదయం న్యూస్): మాది పేదల ప్రభుత్వమని..తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో మెదక్ నియోజకవర్గం లోని 223మంది లబ్ధిదారులకు రూ 63లక్షల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.రామాయంపేట పట్టణంలో రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల దుర్గ భవాని టెంపుల్, ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చిల అభివృద్ధి కి గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి,మహేందర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు గౌడ్, లింగం, శంకర్, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్ క్రిష్ణ, కోర్వి రాములు, హంజాద్, లల్లూ, మహిపాల్ యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):గత ప్రభుత్వంలో సప్తగిరి కాలనీ నివాసులకు పట్టించుకునే పాపన పోలేదు. వర్షాకాలంలో సప్తగిరి కాలనీ నీళ్లతో మునిగే పరిస్థితి ఉండే కానీ ప్రజా ప్రభుత్వంలో సప్తగిరి కాలనీ ప్రజల సమస్యలు దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కారం చేస్తున్నాం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపినారు. గోదావరిఖని 6వ వార్డు సప్తగిరి కాలనీ లో సీసీ రోడ్



మరియు యూజీడీ అభివృద్ధి కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ స్థానిక కౌన్సిలర్లు మరియు నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్. రామగుండం పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో మంగళవారం రోజున ( టి యు ఎఫ్ ఐ యూడీసీ ) నుండి 50లక్షల /-రూపాయల నిధులతో సి.సి రోడ్ మరియు యూజీడీ నిర్మాణం కోసం పలు అభివృద్ధి కార్యక్రమలకు స్థానిక నాయకులతో కలిసి శంకు స్థాపనలు చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటరు, వివిధ విభాగల అధ్యక్షులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని 23వ డివిజన్ కాశిపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

## రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ఎన్నికల ముందు కాశిపల్లి లో గడప గడప తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నాం. ప్రజా ప్రభుత్వంలో సమస్యను దృష్టిలో పెట్టుకొని పరిష్కారం చేస్తున్నాం ఎం ఎస్ రాజ్ ఠాకూర్. గత 25 మరియు 30 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి ప్రజా పాలనలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తున్నాం అని రామగుండం నియోజకవర్గం



శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ తెలిపినారు. గోదావరిఖని 23, వార్డు కాశిపల్లి ఎస్సీకాలనీలో సీసీ రోడ్ అభివృద్ధి కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ, స్థానిక కౌన్సిలర్లు, మరియు నాయకులతో కలిసి శంకు స్థాపనలు చేసిన రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్. రామగుండం పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పాత డివిజన్ 39(కొత్త డివిజన్ ఏర్పడింది 23వ వార్డులో మంగళవారం రోజున ( టి యు ఎఫ్ ఐ యూడీసీ ) నుండి 50లక్షల /- రూపాయల నిధులతో సి.సి రోడ్ నిర్మాణం కోసం పలు అభివృద్ధి కార్యక్రమలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటరు, వివిధ విభాగాల అధ్యక్షులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం
ప్రతి అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
బుధవారం - 13- ఆగష్టు- 2025

## ఎన్ ఎన్ ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దారపనేని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): రాజధాని అమరావతి లోని మందడం గ్రామంలో మంగళవారం నూతనంగా నర్రా నారాయణ స్థాపించిన ఎన్ ఎన్ ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రా నారాయణ దారపనేనికి దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ చిన్ననాటి, చిరకాల మిత్రులైన నర్రా నారాయణ కనిగిరి ప్రాంతానికి సుపరిచితుడని, నారాయణ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, నారాయణ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసరావు, వంగా నాగిరెడ్డి, నూతంగి లక్ష్మీనారాయణ, బాల కాయల గోపాలరావు, కనిగిరి, ఉదయగిరి ప్రాంత వాసులు, పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహిత మిత్రులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నర్రా నారాయణకు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.



## చెనికల వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో వెలసి ఉన్న నాగర్పమ్మ దేవస్థానంలో చెనికల వెంకటయ్య శ్రీమతి పెదవెంగమ్మ దంపతులు , కుమారులు చలపతి దంపతులు, కిరణ్ దంపతులు, రవి దంపతులు, శ్రీనివాసులు నాగర్పమ్మ కొలుపులను ఘనంగా నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుకోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చినమాల కొండయ్య, మాధవ, మానం మల్లికార్జునరావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రాములు, లక్ష్మణ్, చెనికల రమణాచార్యులు, దారపనేని నరసింహనాయుడు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు. కొలువులకు విచ్చేసిన బంధుమిత్రులకు, భక్తులకు చెనికల వెంకటయ్య కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మానవత్వం చాటుకున్న షేక్ గయాజ్, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, నాగూరు బాష



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు టౌన్ కరెంటు ఆఫీస్ కాలనీ 3వ లైన్ కు చెందిన షేక్ సద్దాం పక్షవాతం కారణంగా నెల్లూరు హాస్పిటల్ నందు చికిత్స తీసుకొని ఇంటివద్ద బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈ రోజు అతనిని పరామర్శించి వారి కుటుంబానికి నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్ రూ. 10,000, వైయస్సార్‌సీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి రూ. 5000, పామూరు మండల వైయస్సార్‌సీపీ మైనారిటీ కార్యదర్శి షేక్ నాగూర్ బాష రూ. 5000 మొత్తం కలిపి రూ.20,000 ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు షేక్ బారా షరీఫ్, మఠ్రి రాజు, షేక్ రసూల్, షేక్ వసీమ్ తదితరులు పాల్గొన్నారు..

## దిండు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ ఆకుల వీధికి చెందిన దిండు రవీంద్రబాబు కుమార్తె లక్ష్మి పూజిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పుప్పాల రామ్మూర్తి, పగడాల మాల్యాద్రి, మాధవ, శ్రీకాంత్, రవీంద్రబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంబరాల సభ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు స్థానిక మార్కెట్ కమిటీ యార్డ్ ఆవరణలో జరిగిన,"రైతు సంబరల సభలో పాల్గొన్న పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని ఈ ప్రభుత్వం రైతుల అండగా మేలు చేసే ప్రభుత్వమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు,రాష్ట్ర,జిల్లా టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ రావు,బిజెపి రాష్ట్ర నాయకులు కోండిశెట్టి రమణయ్య, యస్.డి.అమీర్ బాబు,యారవ ప్రసాద్ రెడ్డి, పామూరు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్ వై.రహిముల్లా, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :12.08.2025 న దోర్నాల మండలం లోని చింతల అగ్రహారం మరియు కటాకనిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు, శ్రీ ఈ. వెంకట రమణ గారు పాల్గొని రైతులకు ప్రత్తి పంట పై సాగు విధానం ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకలైన ఈ -పంట డిజిటల్ సర్వే, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్రికరణ పథకాల గురించి తెలియజేసారు. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి సిబ్బంది రైతులకు తెలీజేశారు.ఈ కార్యక్రమం లో రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, అదేయ్య రైతులు పాల్గొన్నారు.




## నులిపురుగుల నివారణ కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి సెంటర్ పెద్ద దోర్నాల నందు ఆగస్టు 12వ తేదీన నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించబడింది ప్రభుత్వ వైద్యశాల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్



యాగ్నిక్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి శ్యాంప్రసన్నతాంజలి గారు పదవ తరగతి విద్యార్థినికి నులిపురుగుల నివారణ టాబ్లెట్ అయిన ఆల్ బెండజోల్ టాబ్లెట్ను మింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు తదుపరి ఏఎన్ఎం నాగలక్ష్మి గారు వైద్య సిబ్బంది వెంకటేశ్వర రెడ్డి గారు తదితరులు పాఠశాల విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ను నమిలించి మింగించారు ఈరోజు ఈ కార్యక్రమంలో మొత్తం 736 మంది కి నులిపురుగుల నివారణ టాబ్లెట్లు అందించారు

## అన్నదాత సుఖీభవ రైతు సంబర సభ కార్యక్రమంలో పాల్గొన్న...

### కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమాశ్రీనివాసులు, చుంచు కొండయ్య, పిడుగు శ్రీనివాసులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ ఆవరణంలో అన్నదాత సుఖీభవ రైతు సభ కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఘనంగా నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ రైతులు 200 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించిన రైతులు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు మాట్లాడుతూ రైతుల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోపాడు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, నీటి సంఘాల చైర్మన్ పాలపర్తి రమణయ్య, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, కావేరి రసూల్, వాయినేని రాఘవ, గుత్తి మహేష్, మట్లే రాహుల్, నల్లబోతుల చెన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆమడగూరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ!



శుభోదయం న్యూస్: స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్ ఆదేశాల మేరకు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు .తొలిత స్థానిక బస్టాండ్ ప్రాంతం నుంచి జాతీయ పతాకాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు , విద్యార్థుల కలిసి పురువీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా భారతి జనతా పార్టీ సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు వేమనారాయణ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తినీ అలవర్చుకోవాలని వారు సూచించారు. దేశం పట్ల భక్తి భావంతో , క్రమశిక్షణతో ప్రతి ఒక్క భారతీయుడు ముందుకు పోతే భారతదేశం మరింత పురోగతి సాధిస్తుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ పట్టాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారని వారు గుర్తు చేశారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం కీర్తి ప్రతిష్టలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పారని వారు పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి పథంలో మోడీ నాయకత్వంలో పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచంలో అన్న దేశాల కంటే ముందు వరుసలో ఒకటిగా నిలుస్తుందని ఇందుకు ప్రధాన మోడీ చేపట్టిన సంస్కరణలే నిదర్శనం అన్నారు. రాబోయే ర రోజుల్లో భరత జనతా పార్టీని ఆదరిస్తే దేశభక్తి, దేశ సమగ్ర తను కాపాడందుకు గట్టిగా కృషి చేస్తామన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తిని అలవర్చుకుంటే ఆదేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి, సుబ్బిరెడ్డి, గంగులప్ప, తిప్పన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో సింగరేణి డెస్క్ ను, కొత్త ఏసీ బ్లాకును ప్రారంభించిన సింగరేణి సంస్థ ఛైర్మన్ శ్రీ ఎన్.బలరామ్




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు సత్వర వైద్య సేవల కోసం ఏర్పాటు సింగరేణి భవన్, ఆగస్టు 12, 2025 హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో గల అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆసుపత్రిలో సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్క్ ను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అలాగే కొత్తగా నిర్మించిన ఏసీ ఆసుపత్రి విభాగాన్ని కూడా వారు ప్రారంభించారు.సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఏదైనా అనారోగ్య సమస్యతో ఈ ఆసుపత్రిని సందర్శించినప్పుడు వెనువెంటనే పేరు నమోదు చేసుకొని సంబంధిత వైద్య నిపుణుల వద్దకు వైద్య సేవ ల కోసం పంపించడానికి, ఈ ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేశామనీ, దీనివల్ల ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సత్వరమే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ఆసుపత్రి యాజమాన్యం వారు వివరించారు. సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడంపై సంస్థ ఛైర్మన్ సంతోషం ప్రకటించారు. ఇక్కడికి రిఫర్ చేయబడిన ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఇంకా డీన్ డాక్టర్. మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ రెడ్డి, సింగరేణి డిప్యూటీ సీఎంఓ కె. బాలకోటయ్య, అపోలో ఆసుపత్రి అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వేజ్ పాల్గొన్నారు.

## మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడా?



ఆగస్టు 12.శుభోదయం న్యూస్ సంగెం (ఐత. కుమార్): కోతకు గురైన సంగెం మండలం కాట్రపల్లి, వెంకటాపూర్ గ్రామాల మధ్య బ్రిడ్జి వాగు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి కొట్టుక పోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ సంగెం మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి గత 4 సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ చల్ల ఇన్ఫ్రా ప్రాజెక్టు ద్వారా అనుమతి తీసుకొని, ఇప్పటివరకు పనులను పూర్తి చేయడం లేదని అన్నారు.2021బి2022వ సంవత్సరంలో 1కోటి 41 లక్షలతో మంజూరైనదని అన్నారు.దీని ద్వారా రైతులకు, ప్రజలకు, స్కూల్ పిల్లలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంబంధిత వారిపై చర్యలు చేపట్టి,చల్లా ఇన్ఫ్రా ప్రాజెక్టు కాంట్రాక్ట్ రద్దు చేసి,రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.

## కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసిన అంచురి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా యారవ రమా శ్రీనివాసులు లను ప్రకటించిన సందర్భంగా మంగళవారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపురం టిడిపి నాయకులు అంచూరి వెంకటరెడ్డి యారవ శ్రీనివాసులు ఇంకా ఎన్నో పదవులు వరించాలి అని కనిగిరి నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో ఘనంగా రైతు సంబరంపాల్గొన్న

### సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, మెంట నరసింహారావు, బండ్ల నారాయణ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు సంబరం సభకు అమరావతి గ్రౌండ్ నుంచి సుమారు 250 ట్రాక్టర్లు రైతులతో కలసి ర్యాలీగా పాల్గొని రైతు సంబరం సభకు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ సూపర్ సిక్స్ లో భాగంగా ప్రజలకు ఇచ్చినటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000, తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు ఉచిత గ్యాస్ సిలిండర్లు అన్నదాత సుఖీభవ మొదట మొదట విడత పిఎం కిసాన్ 2000 రూపాయలతో కలిపి 7000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు మరియు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటైన వాక్యాలు చేశారు గత ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా భారీ ఎత్తున మద్యం కుంభకోణానికి పాల్పడిందని వారందరూ ఇప్పుడు జైలులో మగ్గుతున్నారని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాగా మోసం చేసే నాయకుడు మన చంద్రబాబునాయుడు కాదని ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా సూపర్ సిక్సును అమలు చేశాడని చంద్రబాబు ఒకసారి మాటిస్తే వెనక్కి తగ్గడని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు పిఏసిఎస్ చైర్మన్ లో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ఆవుల వారి వివాహ వేడుకకు హాజరైన ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బోట్లగూడూరులో ఆవుల మాల్యాద్రి - భాగ్యమ్మ గార్ల కుమారుడు మహేంద్ర వివాహ వేడుకకు హాజరై నూతన వరుడిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి,చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామ్ రెడ్డి, పోలినేని శ్రీనివాసులు చౌదరి ,గట్ల విజయభాస్కర్ రెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు,ఆవుల భాస్కర్ రెడ్డి ,కటికల వెంకటరత్నం ,గోడి నారాయణరెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,ఆవుల రామకృష్ణ, శ్రీనివాస్ పిక్కిలి, సురేష్ ,నవీన్ ఆవుల, తలుపుల మల్లికార్జున,నల్లబోతుల నాగరాజు, తలుపుల కిరణ్, నల్లబోతుల రామారావు, పోలినేని శ్రీను, తుమ్మ రవీంద్ర, ఏరవ పుల్లయ్య, పోలిలేని మల్లికార్జున, కోటపాటి శ్రీను, ఎర్ర సింగ్ రమేష్ , ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

### విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన.....

### కమ్మరి పార్వతమ్మకు శుభాకాంక్షలు తెలిపిన నొస్సం నాగేంద్రా చారి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నార చంద్రబాబు నాయుడు సహకారంతో నంద్యాల పార్లమెంటు మహిళ విభాగం అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ కు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా చాలా ఆనందంగా ఉందని కమ్మరి పార్వతమ్మ భవిష్యత్తులో ఇంకెన్నో పదవులు వరించాలి అని పామూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నోస్సం నాగేంద్ర చారి ఆకాంక్షించారు.

## స్పోర్ట్స్ డ్రెస్,ఐడి కార్డ్స్, షూస్,బెల్ట్ లు బహుకరించిన రమణారెడ్డి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో



ఏర్పాటు చేసిన రైతు సంబరం సభకు అమరావతి గ్రౌండ్ నుంచి సుమారు 250 ట్రాక్టర్లు రైతులతో కలసి ర్యాలీగా పాల్గొని రైతు సంబరం సభకు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ సూపర్ సిక్స్ లో భాగంగా ప్రజలకు ఇచ్చినటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000, తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు ఉచిత గ్యాస్ సిలిండర్లు అన్నదాత సుఖీభవ మొదట మొదట విడత పిఎం కిసాన్ 2000 రూపాయలతో కలిపి 7000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు మరియు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటైన వాక్యాలు చేశారు గత ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా భారీ ఎత్తున మద్యం కుంభకోణానికి పాల్పడిందని వారందరూ ఇప్పుడు జైలులో మగ్గుతున్నారని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాగా మోసం చేసే నాయకుడు మన చంద్రబాబునాయుడు కాదని ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా సూపర్ సిక్సును అమలు చేశాడని చంద్రబాబు ఒకసారి మాటిస్తే వెనక్కి తగ్గడని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు పిఏసిఎస్ చైర్మన్ లో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రేవంత్ సర్కార్ పైనే ఉద్యమకారుల ఆశలు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైనే



ఉద్యమకారుల ఆశలు చిగురుస్తాయని నమ్మకం ఉందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కాలంలో ఉద్యమకారులు నష్టపోయారని ప్రతి చోట ఉద్యమకారులు నేలకొరుగుతున్నారని గమనించిన రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం సంతోషించామని కానీ వెంటనే అమలు చేసి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన అన్నారు.ఆదిశగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### వర్కట్ పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఈదుల వాగుపై బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలి -సిపిఎం డిమాండ్

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)::వర్కట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఈదుల



వాగులో బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారంవరకట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఉన్న ఈదుల వాగులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు దశాబ్దాలుగా అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు మారుతున్నారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారని విమర్శించారు.భువనగిరినియోజకవర్గ చివరి గ్రామంగా ఉన్న వర్కట్పల్లి-మునుగోడు నియోజకవర్గం చివరి గ్రామంగా ఉన్న నేలపట్ల గ్రామాల మధ్యన చిన్నపాటి వర్షాలు కురిసిన ఈదుల వాగులో నీరు ప్రవహించి ప్రయాణికు లతోపాటు వివిధ పరిశ్రమల్లో మరియు వివిధ పనుల కోసం చౌటుప్పల్ కు వెళ్లే వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు అధికార పార్టీకి చెందినప్పటికీ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టలేకపోయారని ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను కలిగి ఉన్నప్పటికీ సమస్యను పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులుకేటాయించాలని డిమాండ్ చేశారు. అనేకమందిపొద్దుటూరు,వరకట్పల్లి,సంగం,గ్రామాలకు చెందిన నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న వివిధ పరిశ్రమల్లో పనులు చేస్తున్నారని ఏరాత్రి వర్షం వచ్చి ఈదుల వాగు నిండుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు,ఇటీవల కాలంలో ఈ వాగులో కారులో ఏడు మంది చిక్కుకుపోయారని స్థానికుల సహకారంతో తమ ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు,ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించి బ్రిడ్జిని నిర్మించాలని,అదేవిధంగా పొద్దుటూరు, వర్కట్ పల్లి గ్రామాల మధ్యన అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వర్కట్పల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి,చేగురి నరసింహ,నాయకులు మాడుగుల లక్ష్మయ్య,గోగు కిష్టయ్య,బక్కయ్య, అంజయ్య,కానుగు శ్రీనివాస్,చందు,తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నబిజెపి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీహార్ రాష్ట్రంలోజరుగుతున్న ఎన్నికల్లోప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బిజెపి అనుసరిస్తున్న విధానాలకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరించడం భారత రాజ్యాంగానికి ప్రమాదమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.మంగళవారంవలిగొండ మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ మహానీయుడు కల్పించిన ఓటు హక్కును ప్రజలకు లేకుండా బీహార్లో బిజెపి చేయడం దానికి అనుకూలంగా ఎన్నికల కమిషన్ 65.6లక్షల ప్రజల ఓట్లను తొలగించడం దుర్మార్గమైన విషయమని అన్నారు భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సంస్థలని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోవాలని కుట్రపూరితమైన ఆలోచనలతో అధికారాన్ని అస్తగతం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ రకమైన ఓట్ల తొలగింపు కార్యక్రమానికి పాల్పడుతుందన్నారు,నిష్పక్షపాతంగా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపికి అనుకూలంగా లొంగిపోయి రాజ్యాంగాన్ని అగాధంలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ప్రజలందరూ దీన్ని ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పట్టణ సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర, పొద్దుటూరు మాజీ సర్పంచ్ దుబ్బలత, ధ్యానబోయిన యాదగిరి, దుమ్ము స్వామి,వడ్డెమాని రవి, మొగిలిపాక యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ





జిన్నారం : (శుభోదయం న్యూస్)జిన్నారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి వచ్చేసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఆపరేషన్ సింధూర్ లో మరణించిన భారత సైనికులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పూడూరు సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఏం మాణిక్యం,సీనియర్ నాయకులు నల్లగొండ అశోక్ కుమార్, మద్దూరి రాజు, కమ్మరి కృష్ణ, సిహెచ్ లక్ష్మణ్,మండల కోశాధికారి దుబ్బ శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇంచార్జ్ బాలయ్య, కొరివి దేవేందర్, బూత్ అధ్యక్షులు అగ్రహారం వెంకటేష్,కొడకంచి లక్ష్మణ్, సిహెచ్ అశోక్,రాళ్లకత్వ అశోక్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడండి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు.. వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్చెరువు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చుని పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా అక్రమాలకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

## ముదిరాజ్ ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది : నీలం మధు ముదిరాజ్..

### టిఎంపిఎస్ ఆవిర్భావ సభ గ్రాండ్ సక్సెస్...

### టిఎంపిఎస్ లోగో ఆవిష్కరించిన నీలం..



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టీఎంపీఎస్ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పి హెచ్ డి పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దిర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎంపిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, తదితరులు పాల్గొన్నారు.




## సీబీఐటీ లో ర్యాగింగ్ వ్యతిరేక దినం అవగాహన ర్యాలీ

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆగస్టు 12న యాంటీ%-%రాగింగ్ డేను, అలాగే ఆగస్టు 12 నుండి 18 వరకు యాంటీ%-%రాగింగ్ వారంను సురక్షితమైన, సమానత్వం కలిగిన మరియు గౌరవప్రదమైన క్యాంపస్ వాతావరణాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో నిర్వహించింది. ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన, నైతిక మరియు భావోద్వేగపరమైన ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, అలాగే ర్యాగింగ్ పట్ల కళాశాల యొక్క జీరో%-%టాలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమం యుజీసీ యాంటీ%-%రాగింగ్ నియమావళి పఠనంతో ప్రారంభమై, విద్యార్థులు పరస్పర గౌరవం, స్నేహభావాన్ని కాపాడేందుకు ప్రమాణం చేశారు. ప్రొ. కె. కృష్ణవేణి (వైస్ ప్రిన్సిపాల్ అకాడెమిక్స్), ప్రొ. బి. లింగరెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జ్ డా. శ్రీధర్ ప్రధాన అతిథులుగా ప్రసంగించి, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కోసం సహానుభూతి, పరస్పర సహకారం, బాధ్యతాయుత ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను వివరించారు.సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొ. సి. వి. నరసింహులు, ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని స్పష్టం చేసి, స్నేహం, గౌరవం మరియు వృత్తిపరమైన నైతిక విలువలతో కూడిన క్యాంపస్ నిర్మాణంలో విద్యార్థులు ఐక్యంగా ఉండాలని చెప్పారు. క్యాంపస్‌లో నిర్వహించిన ర్యాలీ ద్వారా ర్యాగింగ్ వల్ల కలిగే శారీరక, మానసిక హానులు మరియు ఫిర్యాదులపై వేగంగా స్పందించడంలో యాంటీరాగింగ్ కమిటీ పాత్రను వివరించారు. చివరగా, సీబీఐటీని ర్యాగింగ్ రహిత ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దే ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది.

## తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటు

### కలవగుంట భరత్ రెడ్డి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) మాజీ శాసన సభ్యులు తాటిపర్తి చెంచురెడ్డి మృతి తీరని లోటని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.తాటిపర్తి చెంచురెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచినా... రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేశారని కలవగుంట భరత్ రెడ్డి కొనియాడారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తాటిపర్తి చెంచురెడ్డి పేదల మనిషి అన్నారు. న్యాయవాదిగా... ఎమ్మెల్యేగా పేదలకు ఎంతో సేవ చేశారన్నారు. అలాంటి నేత తుదిశ్వాస విడచడం శ్రీకాళహస్తి రాజకీయాలకు ఎంతో లోటని కలవగుంట భరత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

## నులిపురుగుల్ని నులిమేద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : మండల వ్యాప్తంగా మంగళవారం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వైద్యాధికారి లహరి తెలిపారు. అందులో భాగంగా తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం హై స్కూల్ మరియు అన్ని అంగన్వాడి పాఠశాలలు మరియు ఎలిమెంటరీ పాఠశాలలు, హైస్కూల్లో ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ నులుపురుగుల (ఆల్బెండజోల్ మాత్రలు) మాత్రలు పిల్లలందరికీ మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లహరి మాట్లాడుతూ... నులిపురుగులు పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. పిల్లల్లో నులిపురుగులు నిర్మూలించి రక్తహీనత నివారణ, శారీరక మానసిక ఎదుగుదలకు, పోషకాహార లోపం, పిల్లల్లో అలసట, బలహీనత వంటి సమస్యలను నిర్మూలించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డాక్టర్ లహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి పూజ, పీహెచ్ఎన్ సంపూర్ణ, హెల్త్ సూపర్వైజర్ ధనమ్మ, లిఖిత్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు, స్కూల్ టీచర్లు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెంచు రెడ్డి భౌతికయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తాటిపర్తి చెంచు రెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు, విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మరణం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు, ఆయనతోపాటు రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, టిడిపి తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునీరాజా నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంతాపం తెలియజేశారు.

# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 12 (శుభోదయం న్యూస్) : మండలం పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలును వైద్యాధికారిని కల్పనా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల యందు మధ్యాహ్నం భోజనం. వంటశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. రక్తహీనత పట్ల పాటించవలసిన నియమాలను ఆల్బెండజోల్ మాత్రల ఆవశ్యకతను సంపూర్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని. విద్యార్థినీయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు సూచించారు.

# హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 12(శుభోదయం న్యూస్) :ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా అన్నారు. మంగళవారం హర్ గర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ కూడలికి విద్యార్థినీలతో కలిసి జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ర్యాలీగా వెళ్లి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి భారతీయుడు ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ సమైక్యతను చాటాలని. ప్రతి పౌరుడికి దేశం పట్ల. ప్రేమ. గౌరవం. దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని. జాతీయ జెండాతో మనకున్న సంబంధాన్ని వ్యక్తిగతమైన. హృదయపూర్వక సంబంధంగా మార్చుకోవాలన్నారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్రంఅని. దేశ సమగ్రతను. విలువలను కాపాడుకుంటూ సరైన మార్గంలో యువత ముందుకెళ్లాలన్నారు. మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్. ఈ ఓ ఆర్ డి శకుంతల. వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ. గౌస్ ఖాన్ తదితర సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

# డి వార్మింగ్ కార్యక్రమం అకస్మిక తనిఖీ




నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 12 (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని ఎం.అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సిహెచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డి వార్మింగ్ కార్యక్రమాన్ని రాష్ట్ర హెల్త్ అండ్ వెల్నెస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ వై. సుబ్రహ్మణ్యం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి ఆల్బెండజోల్ కుళికలు అందాయా లేదని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించాలన్నారు. మాత్రలు ఇస్తే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రక్తహీనత పట్ల పాటించవలసిన నియమాలను ఆల్బెండజోల్ మాత్ర ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ భారతి,సుధాకర్,రెడ్డెమ్మ, సచివాలయ ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రవీంద్రభారతిలో
## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు విజయవంతం



(శుభోదయం న్యూస్) గుంటూరు జిల్లా : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు హైదరాబాద్ రవీంద్రభారతిలో విజయవంతంగా జరిపిన జై గౌడ ఉద్యమ నాయకులు, ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమ జాతీయ రాష్ట్ర నాయకులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ పలు రాష్ట్రాల నుంచి అందరూ కూడా పాపన్న జయంతి వేడుకలకు వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల జై గౌడ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# చెంచురెడ్డి భౌతికాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు.కావున ఆయన పార్థివ దేహానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం కళత్తూర్ నారాయణస్వామి, శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధగుంట సుధాకర్ రెడ్డి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్,కొత్తపాటి శ్రీనివాసులురెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆర్కార్డ్ ముత్తు,కంట ఉదయ్ కుమార్,మాజీ దేవస్థానం బోర్డు మెంబర్స్ మున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ రాయల్,అంజూరు రాజశేఖర్,అంజూరు లక్ష్మణ్, గిరిబాబు,బాబ్జీ రెడ్డి,వేణు రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన భారీ వర్షానికి వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతం చెరువు తలపించేలా చేరిన నీరు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): గ్రేటర్ వరంగల్ నగరంలోనీ శివనగర్ ఎస్సార్ తోట అండర్ బ్రిడ్జి ప్రాంతం నీట మునగడంతో దారి మళ్ళించడం జరిగింది ఆ ప్రాంత నివాసాలు పూర్తిగా నీట మునగడంతో వరద నీటిలో కార్లు బైకులు కొట్టుకపోవడం నగరవాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఇళ్లల్లోకి నీరు చేరడంతో నిత్యవసర సరుకులు మునిగిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు వారినీ ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు ఇంకా నాలుగు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియపరచడం జరిగింది.

## ఏడో వార్డులో శ్రావణమాస బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



శుభోదయం న్యూస్: కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 7 తిరుమలగిరిలోని గన్ రాక్ టీచర్స్ కాలనీలోని కనకదుర్గమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని, దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలందరూ అమ్మవారి అనుగ్రహంతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకురాలు నాగినేని సరిత,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలం యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గౌ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆదేశాల మేరకు దోర్నాల పంచాయతీలో అయిన ముక్కుల గ్రామంలో 200 ,201 బూతు నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు గారు ప్రవేశపెట్టిన సూపర్ హిట్ పథకాలు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం శ్రీ గ్యాస్ పించన్లు ఈ నెల 15న ఉచిత బస్సు ఇస్తాను అని హామీలను అమలుపరిచిన ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చిత్రపటానికి మహిళలు పిల్లలు రైతులు పాలాభిషేకం చేసి 2029 లో మళ్లీ చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కావాలని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మన శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ఎమ్మెల్యే కావాలని నినాదాలు చేశారు 200 బి201 బూతు నందు 100% ఈ కార్యక్రమం పూర్తి చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ 8 కో కన్వీనర్ మరియు ఒంగోలు పార్లమెంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య తంగిరాల చెన్నారెడ్డి బోళ్ల బాలకృష్ణారెడ్డి తాతి రెడ్డి నారాయణరెడ్డి పొందుగల కోటిరెడ్డి పొందుగల రామిరెడ్డి ఎలకపాటి మరియబాబు దర్శనం బద్రి నీరూరి మోజేష్ మట్టుపల్లి సుధాకర్ మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జీవన జ్యోతిర్లింగ శివాలయానికి భారీ విరాళం





జిన్నారం : (శుభోదయం న్యూస్జిన్నారం గ్రామంలో నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి అమీన్పూర్ వైస్ చైర్మన్ నందారం ఉమారాణి నరసింహ గౌడ్ 25000/- వేల రూపాయలు అందజేశారు.అనంతరం అమీన్పూర్ కౌన్సిలర్ఎడ్ల సంధ్య రమేష్ 100 సిమెంట్ బస్తాలు మరియు మాదారం గ్రామంలక్ష్మగొని అశ్విని సుధాకర్ గౌడ్ 100 సిమెంట్ బస్తాలను జీవన జ్యోతిర్లింగ శివాలయం నిర్మాణ కమిటీకి మరియు గ్రామస్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వందేటి ప్రతాపరెడ్డి, ఆనంద్, బండి మహేందర్ గౌడ్, బుక్క శ్రీకాంత్, చిటుకుల వినోద్, మున్ని నరసింహ, శ్రీనివాస్ యాదవ్, నీలం రాము, నీలం వెంకటేష్, రాజు గౌడ్, రాజేందర్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



తనకల్లు , మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్)మండలం పరిధిలోని కొక్కంటి క్రాస్ లో వున్న శ్రీ సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ రక్తహీనత పట్ల పాటించవలసిన నియమాలను ఆల్బెండజోల్ మాత్రల ఆవశ్యకతను సంపూర్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వై.సనత్ కుమార్ పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### ఎంపీడీవో విష్ణువర్ధన్..



పాపన్నపేట(శుభోదయం న్యూస్)పాపన్నపేట: రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విష్ణువర్ధన్ .పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమొత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మండల ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. తనం మాత్రం కార్యక్రమంలో భాగంగా మండలలంలోని అన్ని గ్రామాల్లో అవసరాల మేరకు మొక్కలు నాటడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగానే ప్రతి ఇంటికి ముక్కలు పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకున్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఎపిఓ మహిపాల్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ యాదగిరితో పాటు ఉపాధ్యాయులు నాగరాజు, కృష్ణకాంత్, అంజగౌడ్, రమేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారూ

## ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆకస్మికంగా డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ తనిఖీలు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 12:- - ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మెదక్ జిల్లా రామాయంపేట బస్టాండ్ ప్రాంగణంలో మరియు అక్కన్నపేట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ బృందాలు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా మత్తు పదార్థాల రవాణాను గుర్తించడానికి, ప్రజలలో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల వద్ద ఉన్న లగేజ్ బ్యాగులు కార్గో సెంటర్ లో వున్న లగేజ్ లతో పాటు ప్రయాణ ప్రాంగణంలో బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ లతో కలిసి అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ పోలీసులు సిబ్బంది ఆర్టీసీ కంట్రోలర్ ప్రసాద్,బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 12:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల గోడపత్రికను ఏఐటీయూసీ మెదక్ జిల్లా కమిటీ కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్,నాలం బాలగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు భవన నిర్మాణ కార్మికుల అడ్డవద్ద సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మహమ్మద్ ఖదీర్ అధ్యక్షతన గోడ పత్రిక పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ జలగడుగుల గంగారం మహమ్మద్ నవాజ్ మహమ్మద్ ఫిరోజ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యవారు లక్ష్మణ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్ పూర్ లో,ఆవిర్భవించి దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీగా చరిత్రను సృష్టించిందని అయన తెలిపారు.స్వాతంత్ర సాధనకై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసి స్వాతంత్రం కొరకు పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మహమ్మద్ ఖదీర్ ఏఐటీయూసీ మెదక్ జిల్లా కమిటీ కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ నాలం బాల గౌడ్ సిపిఐ పార్టీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ జలగడుగుల గంగారం నవాజ్ ఫెరోజ్ భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బోదనోపకరణాల మేళాను విజయవంతం చేయాలి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 12:- మెదక్ జిల్లా రామాయంపేట మండల స్థాయిలో బోధనోపకరణాల మేళాను నేడు బుధవారం రోజు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల రామాయంపేట నందు బోధనోపకరణాల మేళాను టిఎల్ఎం నిర్వహిస్తున్నట్లు మండల ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా మండల ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రేపు నిర్వహించబోయే టిఎల్ఎం మేళాలో విద్యార్థులకు ఉపయుక్తమైన ఉత్తమమైన ఆకర్షణీయమైన ఆర్థిక బార రహిత బోధనోపకరణాలను తయారుచేసుకొని మేళాలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు.ఉత్తమమైన 10 ప్రదర్శనలను జిల్లా స్థాయికి ఎంపిక చేసి పంపిస్తామని తెలిపారు.టిఎల్ఎం మేళాను ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియపరచారు.

శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
WWW. SUBHODAYAMDAILY.COM
బుధవారం - 13- ఆగష్టు- 2025

# అమెరికాలో రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నగరానికి చెందిన ఓ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది.విద్యార్థినిని గండిమైసమ్మ ప్రాంతంలోని బాలాజీ నగర్‌కు చెందిన శ్రీను వర్మ కుమార్తె శ్రీజ వర్మ (23)గా గుర్తించారు.శ్రీజ ఉన్నత చదువుల కోసం కొంతకాలం క్రితమే అమెరికాకు వెళ్లింది. అక్కడ చికాగోలో నివసిస్తోంది. సోమవారం రాత్రి తాను ఉంటున్న అపార్ట్‌మెంట్ నుంచి దగ్గర్లోని రెస్టారెంట్‌కు డిన్నర్ చేసేందుకు నడుచుకుంటూ వెళ్లింది. ఈ క్రమంలో ఓ ట్రక్కు శ్రీజను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీజ.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.కాగా, సిద్దిపేట జిల్లాకు చెందిన శ్రీను వర్మ ఫ్యామిలి కొంతకాలం కిందటే హైదరాబాద్‌కు షిఫ్ట్ అయినట్లు తెలిసింది. శ్రీను వర్మ డ్రైవర్‌గా పనిచేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. పై చదువులకని వెళ్లిన తన కుమార్తె ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. కాగా, శ్రీను వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లినట్లు బంధువులు తెలిపారు

# ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకోండి.. పోలీసులపై అంబటి రాంబాబు ఆగ్రహం




పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరుగుతున్న తీరుపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ జరగనంత ఘోరంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరుగుతున్న తీరుపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎన్నడూ జరగనంత ఘోరంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు ఇక్కడ క్యూలైన్లలో నిలబడి ఓట్లు వేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. దొంగ ఓట్లు వేసేవారిని అడ్డుకోకుండా.. పోలీసులే స్వయంగా వారిని తీసుకెళ్లి దొంగ ఓట్లు వేయిస్తున్నారని విమర్శించారు. దొంగ ఓట్లు వేసే వాళ్ల పేర్లతో సహా వైసీపీ నేతలు వివరాలను తెలిపారని అన్నారు.వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలింగ్ బూత్‌ల దగ్గరకు కూడా రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. తమ పార్టీ ఎంపీ అవినాశ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారంగా తిప్పారని అన్నారు. ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి కూడా మరిచిపోయి టీడీపీ ఏజెంట్‌లా ఎన్నికలు జరిపే కార్యక్రమాన్ని డీఐజీ కోయ ప్రవీణ్ చేపట్టారని మండిపడ్డారు. ఆయన ఇంత దారుణంగా ప్రవర్తిస్తే సమాజం చూస్తూ ఊరుకుంటుందా అని ప్రశ్నించారు. పులివెందుల వైసీపీ కార్యాలయంలో ఎంపీ అవినాశ్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్లారని.. మరో డీఎస్పీ నానా దుర్భాషలు ఆడారని, ఆఫీసు బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మీరు ఖాకీలు వదిలి.. పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటుందని ఎద్దేవా చేశారు.సాయంత్రం 5 గంటల వరకు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాశ్ రెడ్డిని అడ్డుకుంటున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. చంద్రబాబు దగ్గర శభాష్ అనిపించుకునే ప్రయత్నాలు డీఐజీ కోయ ప్రవీణ్ చేస్తున్నారని ఆరోపించారు. దీనికి తప్పనిసరిగా మూల్యం చెల్లించకతప్పదని ఆయన హెచ్చరించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించాలని జనం పోలీసుల కాళ్లు ఎందుకు పట్టుకుంటారని ప్రశ్నించారు. మహిళలు తమ ఓటు కోసం ఎందుకు ధర్నా చేస్తారని నిలదీశారు.నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని అంబటి రాంబాబు విమర్శించారు. మీరు తీసుకొచ్చిన ఈ సంస్కృతి.. రేపు మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని నిలదీశారు. చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని ఆయన వ్యాఖ్యానించారు. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఏంటి.. ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగదా అని ప్రశ్నించారు.

# టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు భారీ విరాళం అందజేత .



హైదరాబాద్‌కు చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ మంగళవారం టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి, వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ మంగళవారం టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి, వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

### టీటీడీకి రెండు బ్యాటరీ బగ్గీలు విరాళం

బెంగుళూరుకు చెందిన మరో భక్తుడు చంద్ర శేఖర్ మంగళవారం టీటీడీకి రూ.11 లక్షలు విలువైన రెండు బ్యాటరీ బగ్గీ వాహనాలను విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి డిప్యూటీ ఈవో లోకనాథంకు వాహన తాళాలు అందజేశారు

# కుక్కలకు షెల్టర్‌లు ఎక్కడున్నాయి.. చర్చనీయాంశమైన సుప్రీంకోర్టు ఆర్డర్



దేశ రాజధాని ఢిల్లీ తోపాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ నుంచి వీధి కుక్కలను తరలించాలని, స్టెరిలైజ్ చేసి ప్రత్యేక షెల్టర్‌లలో వాటిని ఉంచాలని.. ఆయా ప్రాంతాల్లోని పరిపాలన యంత్రాంగాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు దేశవ్యాప్తంగా భారీ చర్చకు దారితీశాయి. దేశ రాజధాని ఢిల్లీ తోపాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ నుంచి వీధి కుక్కలను తరలించాలని, స్టెరిలైజ్ చేసి ప్రత్యేక షెల్టర్‌లలో వాటిని ఉంచాలని.. ఆయా ప్రాంతాల్లోని పరిపాలన యంత్రాంగాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు దేశవ్యాప్తంగా భారీ చర్చకు దారితీశాయి.సుప్రీంకోర్టు ఆదేశాలు అమానవీయంగా ఉన్నాయని జంతు ప్రేమికులు విమర్శిస్తుండగా.. ఇతరులు మాత్రం ఆ ఆదేశాలను స్వాగతిస్తున్నారు. వివిధ కుక్కకాటు ఘటనలు, జరిగిన ప్రాణ నష్టం గురించి వారు గుర్తుచేస్తున్నారు. ఈ తీవ్ర చర్చలో నుంచి ఓ కీలక ప్రశ్న పుట్టుకొచ్చింది. వీధి కుక్కలు అన్నింటినీ ప్రత్యేక షెల్టర్‌లకు తరలించాలి సరే.. మరె ఆ షెల్టర్‌లు ఎక్కడ ఉన్నాయి..? షెల్టర్‌లు లేకుండా సుప్రీంకోర్టు ఆదేశాల అమలు సాధ్యమా..? అన్నది ప్రశ్న.ఢిల్లీలో, నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో లక్షల సంఖ్యలో కుక్కలు ఉన్నాయి. కానీ వాటికి సరిపడా షెల్టర్‌లు లేవు. సరిపడా షెల్టర్ నిర్మించాలంటే ముందుగా కోట్ల రూపాయల్లో నిధులు కావాలి. తగినంత సమయం కావాలి. అదేవిధంగా సరిపడా మ్యాన్ పవర్ లేకపోవడం, కుక్కలను తీసుకెళ్లకుండా స్థానికుల నుంచి వ్యతిరేకత తదితర అంశాలు కూడా సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు అవరోధంగా ఉన్నాయి.2009 కుక్కల జనాభా లెక్కల ప్రకారం ఢిల్లీ, నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో 5.6 లక్షలుగా ఉంది. అప్పటి నుంచి కుక్కల జనాభాను లెక్కించలేదు. అయితే 16 ఏళ్ల కాలంలో కుక్కల సంఖ్య రెట్టింపు అయ్యింది అనుకుంటే ప్రస్తుతం అక్కడ కుక్కల సంఖ్య 10 లక్షలకుపైనే ఉంటుంది. ఆ లెక్క ప్రకారం ప్రతి 500 కుక్కలకు ఒక షెల్టర్ నిర్మించాలన్నా మొత్తం 2 వేల షెల్టర్‌ల అవసరం ఉంది. కానీ ఇప్పుడు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కేవలం 20 షెల్టర్‌లు మాత్రమే ఉన్నాయి.ఈ షెల్టర్‌లు కుక్కలను పట్టుకొచ్చి స్టెరిలైజ్ చేసి విడిచిపెట్టడానికి మాత్రమే సరిపోతాయి. కానీ కుక్కలకు శాశ్వత ఆశ్రయం కల్పించడం సాధ్యం కాదు. ఒకవేళ ఇప్పుడున్న షెల్టర్‌లనే శాశ్వత షెల్టర్‌లుగా మార్చినా 5 వేల కుక్కలకు మించి ఆశ్రయం ఇవ్వడం సాధ్యపడదు. అంటే పూర్తి లక్ష్యంలో కేవలం 5 శాతం మాత్రమే నెరవేరుతుంది. కుక్కలకు షెల్టర్‌లు నిర్మించడమనేది సవాలక్ష సమస్యల్లో ఒక్కటి మాత్రమే. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి.కుక్కులను పట్టడం, వాటికి ఆహారం అందించడం కూడా ప్రధాన సమస్యలే. ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ దగ్గర కుక్కలను పట్టేందుకు ప్రస్తుతం ఒక్కో జోన్‌కు కేవలం 2 నుంచి 3 వ్యాన్‌లు మాత్రమే ఉన్నాయి. కుక్కలను పట్టేవాళ్లలో సుశిక్షితులు లేరు. కాబట్టి నివాస ప్రాంతాల్లో కుక్కలను రౌండప్ చేసి పట్టి తీసుకురావడం అనేది చెప్పినంత సులభం కాదు. అంతేగాక పలు ప్రాంతాల్లో జంతు ప్రేమికులు కూడా అడ్డు తగిలే అవకాశం ఉంది.అదేవిధంగా లక్షల కుక్కలను షెల్టర్‌లకు తరలించగలిగినా అన్ని కుక్కలకు రోజూ ఆహారం అందించడం అనేది అంత సులువైన పనేమీ కాదు. అందుకు ప్రతి ఏడాదికి వందల కోట్ల రూపాయల నిధులు అవసరం అవుతాయి. అంతేగాక ఆ కుక్కల సంరక్షణ కోసం యానిమల్ అంబులెన్స్‌లు, వెటర్నరీ డాక్టర్‌లు, ఇతర వైద్య సిబ్బంది అవసరం అవుతారు. పెద్ద సంఖ్యలో సీసీ కెమెరాల అవసరం ఏర్పడుతుంది. అందుకు కూడా కోట్లల్లో నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల అమలు అంత సులువేమీ కాదనే మాట ఎక్కువగా వినపడుతోంది.ం

# సాయంత్రం హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన..

## ఐటీ ఉద్యోగులకు లాగౌట్ వార్నింగ్..!



సాయంత్రం అయిందంటే చాలు నగర ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పొద్దంతా పొడి వాతావరణం ఉండి.. సాయంత్రం కాగానే హైదరాబాద్ నగర వ్యాప్తంగా మోస్తరు నుంచిభారీ వర్షాలు కురుస్తున్నాయి. గత వారం రోజుల నుంచి ఇదే పరిస్థితి. హైదరాబాద్ : సాయంత్రం అయిందంటే చాలు నగర ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పొద్దంతా పొడి వాతావరణం ఉండి.. సాయంత్రం కాగానే హైదరాబాద్ నగర వ్యాప్తంగా మోస్తరు నుంచిభారీ వర్షాలు కురుస్తున్నాయి. గత వారం రోజుల నుంచి ఇదే పరిస్థితి. మంగళవారం సాయంత్రం కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. ఐటీ ఉద్యోగులకు లాగ్ ఔట్ వార్నింగ్ ఇచ్చారు.భారీ వర్షాల నేపథ్యంలో ఐటీ ఉద్యోగులు సాధ్యమైనంత వరకు తమ కార్యకలాపాలను మధ్యాహ్నం 3 గంటలకే లాగ్‌ఔట్ చేయాలని ఆదేశించారు. ఇక సాయంత్రం షిఫ్ట్ ఉద్యోగులు.. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తే బెటర్ అని సూచించారు. సాయంత్రం లోగా ప్రతి ఉద్యోగి తమ ఇండ్లకు చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలన్నారు సైబరాబాద్ పోలీసులు.భారీ వర్షాలకు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతున్న సంగతి తెలిసిందే. మాదాపూర్, కొండాపూర్, హైటెక్‌సిటీ, గచ్చిబౌలితో పాటు పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో రోడ్లపైనే ప్రయాణికులు, ఉద్యోగులు, వాహనదారులు గంటల తరబడి ఉండాల్సి వస్తుంది. కొన్ని చోట్ల అయితే వాహనాలు నీట మునిగి ముందుకు కదల్లేని పరిస్థితి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఐటీ ఉద్యోగులు సహకరించాలని పోలీసులు కోరారు.

# వైసీపీది తప్పుడు ప్రచారం..

ప్రశాంతంగానే ఎన్నికలు జరుగుతున్నాయి.. ఏపీ మంత్రి డీబీవీ స్వామి కీలక వ్యాఖ్యలు జడ్పీటీసీ ఉప



ఎన్నిక సందర్భంగా పులివెందులలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఖండించారు.జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా పులివెందులలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఖండించారు. ప్రశాంత వాతావరణంలోనే ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు లా అండ్ ఆర్డర్‌ను కాపాడుతూ ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు.వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుక్కుంటున్నారని మంత్రి డీబీవీ స్వామి విమర్శించారు. ఓట్ల కోసం ఇవాళ దాదాపు 100 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. 154 అసెంబ్లీ స్థానాల నుంచి 11 సీట్లకు పడిపోయినప్పటికీ వైసీపీకి బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. పులివెందులలో ఓటమిని వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. అందుకే రిగ్గింగ్ చేస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.వాళ్ల ఎంపీ అవినాశ్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారని వైసీపీ నాయకులు మండిపడుతున్నారని డీబీవీ స్వామి అన్నారు. మరి మా ఎమ్మెల్సీని కూడా అరెస్టు చేశారు కదా అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని తెలిపారు. వైసీపీ కార్యకర్తలలా తాము ధర్నాలు, గొడవలు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఎన్నికలు ప్రశాంతంగా సాగుతున్నాయని.. కూటమి ప్రభుత్వం కచ్చితంగా విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని.. చట్టాన్ని గౌరవించడం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఏకపక్షంగా రాజకీయం చేయడం ఎవరూ ఉపేక్షించరని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీశైలం ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి నీటి విడుదల



ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదలశాఖ అధికారులు 4 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అమరావతి : ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో నీటి పారుదలశాఖ అధికారులు 4 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో మూడోసారి గేట్లు ఎత్తారు. జూరాల , సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న నీటితో శ్రీశైలంలోకి 2,02,456 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా 2,09,199 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెచ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,808 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. నాలుగు స్పిల్‌వే గేట్ల ద్వారా 1,08,076 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 882.70 అడుగులకు నీరు వచ్చి చేరిందన్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 202.96 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

# కదులుతున్న బస్సులో నుంచి కిందపడిపోయిన మహిళ..



కేరళ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కదులుతున్న ఆర్టీసీ బస్సులో నుంచి ఓ మహిళ ప్రమాదవశాత్తూ కిందపడిపోయి ప్రాణాలు కోల్పోయింది.లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కదులుతున్న ఆర్టీసీ బస్సులో నుంచి ఓ మహిళ ప్రమాదవశాత్తూ కిందపడిపోయి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన త్రిసూర్ జిల్లాలో సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట 74 ఏళ్ల మహిళ బస్సు ఎక్కింది. ఇంతలో కండక్టర్ ఆమెవైపు వచ్చి సీటు ఖాళీ ఉంది అక్కడ కూర్చోమని చెప్పడం వీడియోలో చూపిస్తోంది. ఇంతలో ఆమె కూర్చునేందుకు వెళ్తుండగా బస్సు కుదుపులకు అదుపుతప్పి డోర్‌లో నుంచి ఒక్కసారిగా కిందకు పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆ మహిళ ప్రాణాలు కోల్పోయింది. రెప్పపాటులో జరిగిన ఈ ఘటనతో బస్సులోని వారంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. కండక్టర్ వెంటనే బస్సును ఆపి మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఘటనకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి

# బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు..




ట్రంప్ కీలక ప్రకటన రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు.. ట్రంప్ కీలక ప్రకటన రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు. బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు.ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు.

# ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ




కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ (%ఋష్ట్రబశ్రీ +ఖఅఎష్ట్రఱ%) విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు.దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు

# 8 ఏండ్లుగా డేటింగ్.. ప్రేయసితో నిశ్చితార్థం చేసుకున్న క్రిస్టియానో రొనాల్డో



దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తన చిరకాల ప్రేయసి జార్జినా రోడ్రిగ్జ్‌తో కలిసి ఏడడుగులు వేయబోతున్నాడు. దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాలో త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తన చిరకాల ప్రేయసి జార్జినా రోడ్రిగ్జ్‌తో కలిసి ఏడడుగులు వేయబోతున్నాడు. గత ఎనిమిదేళ్లుగా డేటింగ్‌లో ఉన్న వీరు తాజాగా నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని జార్జినా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా అభిమానులతో పంచుకుంది. రొనాల్డో జార్జినాకు నిశ్చితార్థం ఉంగరం తొడగగా, దాన్ని చూపిస్తూ "అవును, నేను ఒప్పుకుంటున్నాను. ఈ జన్మలోనూ, నా ప్రతి జన్మలోనూ అతడితోనే ఉండాలని అంటూ జార్జినా రాసుకోచ్చింది". రొనాల్డో, జార్జినా 2016లో మాడ్రిడ్‌లో కలుసుకోగా.. అప్పటినుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు అనౌన్స్ చేశారు. ఈ జంటకు ఐదుగురు పిల్లలు ఉండగా.. అందులో ఇద్దరు జార్జినాకు జన్మించారు.మరోవైపు వీరి ఎంగేజ్‌మెంట్‌లో క్రిస్టియానో జార్జినాకి ఇచ్చిన ఉంగరం ధర ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఉంగరం ధర గురించి ఇప్పటికి అనేక వార్తలు వస్తుండగా.. ఈ రింగ్ ధర సుమారు 2 మిలియన్ల నుండి 5 మిలియన్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 16.8 కోట్ల నుంచి రూ. 42 కోట్లు) వరకు ఉండవచ్చని తెలుస్తోంది

# ఇండోనేషియాలో భారీ భూకంపం..

## తీవ్రత ఎంతంటే..!



ఇండోనేషియా దేశంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై ఆ భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం భూమి ఉపరితలానికి 39 కిలోమీటర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు. ఇండోనేషియా దేశంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై ఆ భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం భూమి ఉపరితలానికి 39 కిలోమీటర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.కాగా ఇండోనేషియాలో వారం క్రితం అంటే ఈ నెల 7న కూడా ఒక భూకంపం సంభవించింది. భూమికి 109 కిలోమీటర్ల లోతులో ఆ భూకంప కేంద్రం ఏర్పడింది. దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.9గా నమోదైంది. ఇండోనేషియా రెండు ప్రధాన టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య ఉన్నది. ఆస్ట్రేలియన్ ప్లేట్, కొత్తగా విడిపోయిన సుందా ప్లేట్ మధ్య ఈ దేశం ఉంది. దాని కారణంగా ఆ దేశంలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయని అధికారులు చెబుతున్నారు. ఈ భూకంపంవల్ల ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని తెలిపారు.